

# ఆల్బెండజోల్ మాత్రతో నులిపేద్దాం

ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ మంగళవారం | 12 ఆగస్టు 2025 | ■ 13 పేజీలు




12

కవ్వాల్ అభయారణ్యంలోకి భారీ వాహనాలకు అనుమతినిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్థానిక ప్రజల అవసరాల కోసం కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులోని రహదారి గుండా భారీ వాహనాలకు అనుమతి ఇవ్వాలని పట్టుపట్టి సాధించారు.టైగర్ రిజర్వ్ ప్రధాన రహదారి పై అటవీ శాఖా విధించిన ఆంక్షల పై ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భొజ్జు పటేల్ తీవ్రంగా వ్యతిరేకంచారు. కవ్వాల్ టైగర్ రిజర్వు పరిధిలో భారీ వాహనాల రాకపోకలపై గత రెండు దశాబ్దాలుగా అటవీ శాఖ నిషేధం విధించింది.నిషేధం ఎత్తి వేయాలని ఎమ్మెల్యే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడ తీసుకెళ్లారు. అసెంబ్లీ లో కూడ ప్రస్తావించారు. వన్యప్రాణుల రక్షణకు, పర్యావరణ రక్షణ కోసం 2007లో జారీ చేసిన జీవో నం. 34357 ను అమలు చేస్తూ.. 27 జూలై 2013 నుండి అభయారణ్యంలోకి భారీ వాహనాలను పూర్తిగా నిషేధించారు. ఇటీవలి నిరసనలు, ఎమ్మెల్యే ప్రత్యేక విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకొని, ఆగస్టు 4న జరిగిన రాష్ట్ర వన్యప్రాణి మండలి సమావేశంలో భారీ వాహనాల రాకపోకల ప్రభావాన్ని అధ్యయనం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం, వన్యప్రాణుల మరణాలు వంటి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని కేవలం ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు వరకు మాత్రమే భారీ వాహనాలకు అనుమతి ఇవ్వడానికి అగీకరించింది.ఉదయం 6గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు 10 టన్నుల సరుకులు తీసుకెళ్లే భారీ వాహనాలకు తపాలాపూర్, ఇందనపల్లి, కొత్త గూడ ఫారెస్ట్ చెక్ పోస్టుల వద్ద అనుమతిస్తూ భారీ వాహనాలకు రూ.150, కార్లు, జీపులకు రూ.50 పర్యావరణ ఫీజు వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఇకపై మంచిర్యాల నుండి నిర్మల్, ఉట్నూర్ నుండి మంచిర్యాల వరకు రోడ్లపై పరిమిత గంటల్లో భారీ వాహనాలు తిరగనున్నాయి. కవ్వాల్ అభయారణ్యంలోకి భారీ వాహనాలకు అనుమతి సాధించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భొజ్జు పటేల్ కు ఈ ప్రాంత ప్రజలు అభినందనలు తెలిపారు

# కవ్వాల్ అభయారణ్యంలోకి

-ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

# భారీ వాహనాలకు అనుమతి



- ■ కవ్వాల్ అభయారణ్యంలోకి భారీ వాహనాలకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు
- ■ చెక్‌పోస్ట్‌ల వద్ద భారీ వాహనాలకు రూ.150, కార్లకు రూ.50ల చొప్పున ఎన్విరాన్మెంటల్ ఫీజుగా వసూలు
- ■ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ■ పట్టుపట్టి సాధించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- ■ ఎమ్మెల్యేకు అభినందనల వెల్లువ
- ■ కవ్వాల్ టైగర్‌జోన్‌లోకి భారీ వాహనాల అనుమతులు
- ■ డీఎఫ్‌వో శివ్ ఆశీష్ సింగ్



## రైస్ మిల్లర్ల చేతివాటం

- ముధ్గల్ మిల్లర్ల మెడకు బిగుస్తున్న ఉచ్చు..
- అజ్ఞాతంలోకి రైస్ మిల్లుల యజమనాలు
- నిర్మల్ జిల్లాలో ఇప్పటికి 17 కేసులు నమోదు



2

కస్టమ్ మిల్లింగ్ రైస్ కోసం ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని పలువురు మిల్లర్లు పక్కదారి పట్టిస్తున్నారు. కొందరు వడ్లనే అమ్మేసుకుంటే మరికొందరు బియ్యంగా మార్చి పక్కదారి పట్టిస్తున్నారు. ముథోల్‌ని ముధ్గల్ ఘటనే నిదర్శనం.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ

## పనుల వేగం పెంచాలి

- ■ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- ■ నమూనా ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే



## కృష్ణ దొరికిండు..!

- ■ ఉద్యోగాల పేరిట కుచ్చు టోపీ పెట్టి ఫరారైనా కృష్ణ
- ■ వలపన్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ■ ఢిల్లీలో జలసాలు చేస్తూ పట్టుబడ్డ మోసగాడు
- ■ ప్రత్యేక వాహనంలో ఉట్నూర్‌కు తరలింపు
- ■ కేసు దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు

ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

డిజిటల్ మైక్రో ఫైనాన్స్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగుల నుంచి కోటి రూపాయలకు పైగా వసూలు చేసి ఫరారైన ఎస్.కె గ్రూప్ చైర్మన్ కృష్ణను ఎట్టకేలకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అధిక వడ్డీలతో రుణాలు తీసుకొని నష్టపోతున్న పేదలకు తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తామని ఉట్నూర్, ఆదిలాబాద్, జైనూర్‌లలో డిజిటల్ మైక్రో ఫైనాన్స్ కార్యాలయాలను ఏర్పాటు చేసిన కృష్ణ ఆ కార్యాలయాల్లో వివిధ హోదాల్లో పని చేయడానికి ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించాడు. ఉద్యోగం కోసం వచ్చే అభ్యర్థుల నుంచి రూ. 20 వేల నుంచి రూ. 80 వేల వరకు వసూలు చేసి ఉడాయించాడు. -13లో




బాధితులకు సత్వర న్యాయం

## అందించేందుకు కృషి

- ఎస్సీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు..
- జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రాంచందర్
- కాగజ్‌నగర్‌లో పర్యటన.. మౌలిక వసతులపై ఆరా..
- వినతి పత్రాలు అందజేసిన దళిత సంఘాలు

13



షెడ్యూల్ కులాల జాతీయ కమిషన్ ద్వారా దళితులకు సత్వర న్యాయం అం దించేందుకు కృషి చేస్తామని ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రాంచందర్ అన్నారు. సోమవారం కాగజ్‌నగర్ పట్టణంలోని జరిగిన ప్రైవేట్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. సమస్యలుంటే బాధితులు కమిషన్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు.




# ఆల్బెండజోల్ మాత్రతో నులిపేద్దాం

- నులిపురుగుల నిర్మూలనకు కృషి చేయాలి
- నులిపురుగుల నివారణతో ఆరోగ్యం
- పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ
- నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేసుకోవాలి
- విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...






**మంచిర్యాల, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

నులి పురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యం మెరుగుపరిచేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, ఉప వైద్యాధికారి డా. అనిత లతో కలిసి హాజరై విద్యార్థులతో ఆల్బెండజోల్ మాత్రలను తినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నులిపురుగులను నిర్మూలించి పిల్లల ఆరోగ్యం కొరకు అందరూ కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 58 వేల 480 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ మాత్రలను తినిపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 930 అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలలో పిల్లలందరికీ మాత్రలు అందించడం జరుగుతుందని, వైద్య ఆరోగ్య, విద్య, సంక్షేమ శాఖలు, మున్సిపల్, గ్రామపంచాయతీ ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. నులి పురుగుల నిర్మూలనతో రక్తహీనత తగ్గి పిల్లలను పోషణ మెరుగుపడుతుందని, మానసిక, శారీరక అభివృద్ధి జరిగి అభ్యాసన సామర్థ్యం, పాఠశాలలో హాజరు శాతం పెరుగుతుందని తెలిపారు. పిల్లలందరికీ మాత్రలు తినిపించాలని, 1-3 వయసు గల పిల్లలకు సగం మాత్ర చూర్ణం చేసి నీటితో ఇవ్వాలని, 3 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఒక మాత్రను చప్పరించి తీసుకోమని చెప్పాలని, పరిశుభ్రమైన నీటిని త్రాగించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహారం తీసుకునే ముందు తప్పనిసరిగా చేతులను శుభ్రపరుచుకోవాలని తెలిపారు. పాదరక్షలు లేకుండా ఆటలు ఆడడం, బహిరంగ మలవిసర్జన, మురికి చేతులు కారణంగా నులిపురుగుల అభివృద్ధి జరిగి రక్తహీనత, ఆకలి లేకపోవడం ఇతర వ్యాధులు సంక్రమిస్తాయని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యులు, సిబ్బంది పిల్లలందరికీ మాత్రలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డా. ఎ.ప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజయ్య, వైద్య ఆరోగ్యశాఖ మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్గల్ రైస్ మిల్లులపై కేసు నమోదు



- పోలీసులకు ఫిర్యాదు చేసిన సివిల్ సప్లై అధికారులు
- రైస్ మిల్లు యజమానులపై కేసు నమోదు..

**ముథోల్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండలంలోని ముద్గల్ గ్రామంలో గల రెండు రైస్ మిల్లులపై కేసు నమోదు చేసినట్లు ముథోల్ ఎస్ఐ బిట్ల పెర్సిస్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం ముద్గల్ గ్రామ సమీపాన గల ఏషియన్ రైస్ మిల్‌లో యాజమాని మషర్రోద్దిన్ 2024 -25 సంవత్సరం ఖరిప్, రబీలో సేకరించిన 4411.917 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లింగ్ చేసి బియ్యంను ప్రభుత్వానికి సిఎంఆర్ ఇవ్వాలి. కానీ అయితే ఇవ్వలేదని తెలిపారు. అలాగే గణపతి రైస్ మిల్‌లో యజమాని చింతా శ్రీనివాస్ 2024-25 ఖరీఫ్, రబీలో 2699.531 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని బియ్యంగా మిల్లింగ్ చేసి ప్రభుత్వానికి సిఎంఆర్ ఇవ్వలేదు. దీంతో సివిల్ సప్లై అధికారులు రైస్ మిల్లులను తనిఖీ చేసి, అక్కడ బియ్యం నిల్వలు లేకపోవడంతో ఈనెల 8వ తేదీన ముథోల్ పోలీస్ స్టేషన్‌లో సివిల్ సప్లై డిఎం సుధాకర్ ఫిర్యాదు చేశారని ఎస్ఐ చెప్పారు. రైస్ మిల్లుల యాజమానులు ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించారని తెలిపారు. ఏషియన్ రైస్ మిల్ యాజమాని 12శాతం వడ్డీతో కలిపి సుమారు రూ.18కోట్ల 1లక్ష 3205, గణపతి రైస్ మిల్ యాజమాని రూ.11కోట్ల 2లక్షల 191 విలువ గల దుర్వినియోగానికి పాల్పడ్డారని సివిల్ సప్లై అధికారులు పిర్యాదులో పేర్కొన్నారని తెలిపారు. దీంతో రైస్ మిల్ యాజమానులపై సెక్షన్ 316(2) ,316,(5)318(4) బిఎన్ఎస్ తో పాటు వివిధ సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసిన్నట్లు ఎస్ఐ తెలిపారు. సివిల్ సప్లై డిఎం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.



## ఎర్రగుంట చెరువు ధ్వంసం

- కన్నాల గ్రామంలోని చేలు జలమయం
- మత్స్యకార సొసైటీకి తీరని నష్టం..

**బెల్లంపల్లి, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోగల ఎర్రగుంట చెరువును కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. చెరువులో నీరు నిల్వ లేకుండా కాలువ తీయడంతో తమకు తీరని నష్టం వాటిల్లిందని మత్స్యకార సొసైటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి చెరువులోని నీరు కాలువ ద్వారా కన్నాల గ్రామ పరిసరాల్లోని మళ్లడంతో పొలాలు జలమయమయ్యాయి. ఈ చెరువులో లక్ష రూపాయల విలువ చేసే చేప పిల్లలను వేసినట్లు మత్స్యకార సొసైటీ సభ్యులు చెబుతున్నారు. చెరువును పూర్తిగా ధ్వంసం చేయడంతో చుక్కనీరు నిలవని పరిస్థితి తలెత్తిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు పూర్తిగా ధ్వంసమై నీరు నిలవకుండా వృధాగా పోవడంతో పక్కనే ఉన్న 450 ఎకరాలు ముంపుకు గురవుతున్నట్లు కన్నాల గ్రామానికి చెందిన వెంకటస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. తమ సొసైటీకి రూ లక్ష వరకు నష్టం వాటిల్లిందని తెలిపారు. కలెక్టర్, ఇరిగేషన్ అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. నష్టపోయిన మత్స్యకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకున్నారు.

## 13న మినీ జాబ్ మేళా

**మంచిర్యాల, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకుల కొరకు జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని టాస్క్ శిక్షణ కేంద్రంలో ఈ 13న ఉదయం గంటలకుమినీ జాబ్‌మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవి కృష్ణ తెలిపారు. శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్-మంచిర్యాల సంస్థలో మంచిర్యాల ప్రాంతంలో పని చేయుటకు 20 మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ (పు/మ) పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని, అభ్యర్థులు 18-35 సం॥ వయస్సు కలిగి ఉండాలన్నారు. వివరాలకు 9640731731, 7702284181, 9908187894 నంబర్లలో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## న్యాయవాదిపై ఎస్ఐ దాడి

### విధులను బహిష్కరించిన న్యాయవాదులు

**ఆసిఫాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**



న్యాయవాదిపై దాడి చేసిన రెబ్బెన ఎస్ఐని సస్పెండ్ చేయాలని ఆసిఫాబాద్, సిర్పూర్ (టి) బార్ అసోసియేషన్ న్యాయవాదులు డిమాండ్ చేశారు. న్యాయవాది నరహరి పై దాడిని నిరసిస్తూ సోమవారం జిల్లా కేంద్రమైన ఆసిఫాబాద్‌తో పాటు సిర్పూర్ (టి) న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. దాడికి పాల్పడిన నేరస్తులను ఎస్ఐ ప్రోత్సాహించడంతో పాటు న్యాయవాది నరహరిపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేశారని ఆరోపించారు. జిల్లా ఎస్పీ స్పందించి ఎస్సైని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాది నరహరిపై జరిగిన దాడి ఘటనలో, దుండగులపై హత్యకేసు నమోదు చేయాలని ఆసిఫాబాద్ న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి చరణ్ తేజ విజ్ఞప్తి చేశారు. పోలీసుల నుంచి న్యాయం అందలేదని, దాడి చేసిన వారిని ప్రోత్సహించేలా న్యాయవాదిపైనే అక్రమ కేసులు పెట్టారని ఆయన ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను రద్దు చేసి, దుండగులపై హత్యా కేసు నమోదు చేయాలన్నారు.

## విద్యార్థులు నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేసుకోవాలి

**నిర్మల్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఆయా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం జాతీయ నులిపురుగు నిర్మూలన దినోత్సవ సందర్భంగా సోమవారం ఆల్బెండజోల్ మాత్రలను జిల్లా ఇంచార్జ్ ముడారపు పరమేశ్వర్ ప్రారంభించారు. నిర్మల్ మండలంలోని వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మాత్రలు వేసి జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో ఈ మాత్రలు వేయడం జరుగుతుందని తెలిపారు. 19 సంవత్సరంలోపు పిల్లలందరికీ ఈ మాత్రలు వేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.



## స్పాట్ అడ్మిషన్ల గడువు పెంపు

**బెల్లంపల్లి, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆదేశాల మేరకు పాలిటెక్నిక్ కోర్సుల స్పాట్ అడ్మిషన్ల గడువును పెంచినట్లు బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మారం దేవేందర్ తెలిపారు. అవసరమైన ఫీజు తో పాటు, ఒరిజినల్ సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.





## ప్రజావాణి దరఖాస్తులను

# త్వరగా పరిష్కరించాలి

### అర్జీలను పెండింగ్‌లో పెట్టవద్దు - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం సంగమల్లయ్యపల్లె గ్రామానికి చెందిన ఎం. వెంకటేశం తన ఇల్లు కూలిపోయినందున రికార్డుల నుండి ఇంటి నెంబర్ తొలగించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి పట్టణానికి చెందిన దుర్గం మోహన్ తాను నెన్నెల మండలం నెన్నెల శివారులో కొనుగోలు చేసిన భూమికి తన పేరిట పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామానికి చెందిన చింతం నారాయణ తనకు బట్వాన్ పల్లి శివారులో గల భూమికి సంబంధించి ఎలాంటి లావాదేవీలు జరుపకూడదని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం సుంకరిపల్లి కాలనీకి చెందిన దుర్గం భాగ్య దినసరి కూలీ అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మాల మహానాడు ప్రతినిధులు తమ దరఖాస్తులో ప్రభుత్వం తీసుకువచ్చిన షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం శ్రీరాంపూర్ శాఖ ప్రతినిధులు తమ దరఖాస్తులో శ్రీరాంపూర్ ప్రాంతంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు. మంచిర్యాల పట్టణంలోని 10, 28 వార్డులో గల మారుతీ నగర్ రోడ్ నం.2 కాలనీవాసులు తమ ప్రాంతంలో గల హనుమాన్ మందిర్ వెనుక నాలా వంకరగా ఉండడంతో మురుగునీరు రోడ్డుపైకి వస్తుందని, నాలాను ఎలాంటి వంకలు లేకుండా సరి చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం శ్రీరాంపూర్ కు చెందిన కోట మల్లయ్య తాను గత 35 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇల్లు వేరొకరి పేరిట మార్పు జరిగిందని, ఈ విషయమై తగు విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం ఆర్ కె 6, కృష్ణ కాలనీకి చెందిన హరీష్ శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్ కె6లో గల సి టైప్ క్వార్టర్లకు సంబంధించి మురుగునీటి సెప్టిక్ ట్యాంక్ పగిలిన కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ప్రతినిధి సికిందర్ తన దరఖాస్తులో చెన్నూర్ లో షెడ్యూల్డ్ కులాల కళాశాల, బాలుర వసతి గృహం, బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని కోరారు. లక్షెట్టిపేట మండల కేంద్రానికి చెందిన మామిడి రాజశేఖర్ దివ్యాంగుడు అయిన తాను ఇంటర్ పూర్తి చేసి ఎంఎల్‌టి. 1 సంవత్సరం శిక్షణ పొందానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం గుడి పేట గ్రామానికి చెందిన ఎంబడి జ్యోతి తన భర్త చనిపోయాడని, నిరుపేద అయిన తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బహుజన్ సమాజ్ పార్టీ ప్రతినిధి ముల్కల్ల రాజేంద్రప్రసాద్ తన దరఖాస్తులో నస్పూర్ శివారులో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు 42 శాతం

# రిజర్వేషన్ అమలుచేయాలి

**జన్నారం, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

స్థానిక సంస్థల ఎన్నికల్లో తప్పనిసరిగా బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని బిసి ఉద్యమ పోరాట సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరు చంద్రయ్య అన్నారు. సోమవారం జన్నారంలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ రాష్ట్రపతికి పంపించినప్పటికీ ఎలాంటి స్పందన లేదన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అందుకు సహకరించడం లేదన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్లు బీసీలలో ఉన్న ముస్లింలను 10 శాతం రిజర్వేషన్ తీసివేస్తే 42 శాతం రిజర్వేషన్‌కు సహకరిస్తామని అనడం విడ్డూరమన్నారు. కార్యక్రమంలో బీసీఐఎఫ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ కొండయ్య, మంచిర్యాల డివిజన్ మోకు దెబ్బ అధ్యక్షుడు నరస గౌడ్, నిర్మల్ జిల్లా బీ సీ కే ఎస్ కన్వీనర్ కోడి జుట్టు రాజయ్య, బీ సీ కే యూ పీ ఎస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కో కన్వీనర్ మామిడి విజయ్, కూడల శ్రీధర్, మహేంద్ర సంఘం నాయకుడు గోపాల్, పూసల సంఘం జన్నారం మండల మా జీ అధ్యక్షుడు రాజన్న, జన్నారం మండల తాపీ మేస్త్రీల సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు విని.. చర్యలకు ఆదేశాలు

### అర్జీలు స్వీకరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల విభాగానికి జిల్లా వ్యాప్తంగా 43 మంది బాధితులు చేరుకొని తమ సమస్యలను ఎస్పీ అఖిల్ మహాజన్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలను ఓపికగా విన్న అనంతరం సంబంధిత పీఎస్ బాధ్యులకు ఎస్పీ ఫోన్ చేసి వీలైనంత త్వరగా బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ఫిర్యాదుల్లో కుటుంబ, భూ తగదాదాలు, ఫోర్జరీ తదితర సమస్యలను బాధితులు ఎస్పీకి విన్నవించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎస్పీకి నేరుగా సమాచారం అందించాలనుకునే వారు వాట్సాప్ నెంబరు 87126-



59973కి పంపించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారి జైస్వాల్ కవిత, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కాలమేదైనా తాగు

# నీటికి తప్పని తిప్పలు

### గ్రామంలో అస్తవ్యస్తంగా మారిన పారిశుధ్యం.. కనీస మౌలిక సదుపాయాలూ కరవు

### నిధులు లేక నిలిచిపోయాంటున్న అధికారులు

**బజార్‌హత్నూర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

వేసవికాలంలోనే కాదు వర్షాకాలంలో సైతం మంచినీటి కోసం ప్రజలు తిప్పలు పడుతున్నారు. కనీస మౌలిక సదుపాయాలు లేక ఆదిలాబాద్ జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు నేటికీ ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదే కోవకు చెందింది బజారత్నూర్ మండలంలోని దిగ్నూర్ గ్రామం. వర్షాకాలంలో సైతం గ్రామస్తులు ఇంటింటికి తిరిగి నీళ్లు అడుకునే పరిస్థితి నెలకొందంటే వారి పరిస్థితి ఏ విధంగా ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గ్రామంలో మంచినీళ్లు లేవు, మురికి కాలువలు లేవు, చెత్త చెదారం పేరుకుపోయి అపరిశుభ్రత తాండవిస్తోంది. గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రాక.. నీటి కోసం గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బంది అంతాఇంతా కాదు. వర్షాకా లంలోనే నీటి కోసం ఇంత ఇబ్బంది పడుతుంటే ఇక వేసవికాలంలో గ్రామస్తులు అవస్థలు చెప్పనక్కర్లేదు. గ్రామంలో ఉన్న ఏకైక బోరు సైతం చెడిపోయి సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకునే నాథుడే లేడు. దిగ్నూర్ గ్రామంలో సరైన రహదారులు మురికి కాలువలు లేక చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం పెద్దజల్లుతోంది. గ్రామ పంచాయతీ పాలకవర్గాలు లేక వర్షాకాలంలో పారిశద్ధ్యం పనులు జరగక ప్రజలు సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు.

**నిధులు లేక పనులు నిలిచిపోయాయి...**

పంచాయతీకి నిధులు లేవు, కొట్టిన బిల్లులు కూడా ఇప్పటి వరకు రాలేదు. మా సొంత డబ్బులు పెట్టాము. బోరు, మోటారు, విధి దీపాల కోసం ఇచ్చోడ వెళ్లి షాప్ లల్లో అడిగితే మీ జి.పి బిల్లులు రావు మేము ఉద్దెర ఇవ్వము అని అంటున్నారు. కావున జిపి ఫండ్స్ వస్తేనే గ్రామంలో పనులు చేపట్టగలం.

**– మౌనిక, గ్రామ పంచాయితీ కార్యదర్శి**

# రేషన్ డీలర్ల సమస్యలను పరిష్కరించాలి

**లక్షెట్టిపేట, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**



రేషన్ డీలర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు మోటపలుకుల సత్తయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐబిలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ఐదు నెలల నుండి కమిషన్ రాక రేషన్ డీలర్లు చాలా అవస్థలు పడుతున్నట్లు ఆయన తెలిపారు. ఏప్రిల్ 25 నుండి ఆగస్టు 25 వరకు రావలసిన కమిషన్ వెంటనే మంజూరు చేయాలన్నారు. రేషన్ డీలర్లు రూం కిరాయిలు కట్టలేక, బియ్యం తూకం వేసే గుమస్తాకు, కరెంట్ బిల్లులు, హమాలీల ఖర్చులు కట్టలేక రేషన్ డీలర్లు అప్పుల పాలు అవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ డీలర్ల కమిషన్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల జిల్లా ఉపాధ్యక్షులు నాగిశెట్టి సురేందర్, మండల ప్రెసిడెంట్ పేరగానే పద్మ భూమేష్, మండల ఉపాధ్యక్షులు పల్లెర్ల మనోహర్, జనరల్ సెక్రెటరీ గుండ రాజన్న, డీలర్లు అంజయ్య, బాపన,లచ్చన్న, రామస్వామి పాల్గొన్నారు.

# అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

### ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా - సమయపాలన పాటించని అధికారులు

**ఆదిలాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

సమస్యలపై వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన పాల్గొని ప్రజల నుంచి 78 వినతులను స్వీకరించారు. ప్రజలు వారి సమస్యలను విన్నవిస్తు ఇచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రజలు నమ్మకంతో ఇచ్చే అర్జీలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్లో ఉన్న వాటి వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, శిక్షణ కలెక్టర్ సలోని చాబ్ర, ఆర్డీఓ స్రవంతి, ఆయా శాఖల అధికారులున్నారు.

**సమయపాలన పాటించని అధికారులు...**

వారంలో ఒక రోజు కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి విభాగానికి సోమవారం నిర్ణీత సమయానికి ఉన్నతాధికారులు హాజరు కాలేదు. అర్జీదారులు మాత్రం ఉదయం 9 గంటల నుంచి తమ సమస్యలు విన్నవించేందుకు తరలివచ్చారు. ఉదయం 10.30 గంటలకు అధికారులు ప్రజావాణికి



రావాల్సి ఉన్నా 11 గంటల తరువాత ఒక్కొక్కరుగా వచ్చారు. సాక్షాత్తూ జిల్లా కలెక్టర్ పాల్గొనే ప్రజావాణి విభాగానికే అధికారులు సమయపాలన పాటించడం లేదంటే, సొంత కార్యాలయాలకు వెళ్లేటప్పుడు నిర్ణీత సమయానికి వెళ్తున్నారో.. లేదోననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజావాణి ప్రారంభమయ్యే సమయానికిఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి.



# జిల్లాలో యూరియా పక్క దారి పట్టకుండా పటిష్టమైన చర్యలు

■ వ్యవసాయాధికారులతో సమీక్షా సమావేశంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో పంట సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా ఉందని, యూరియా ప్రక్క దారి పట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ అధికారి భుక్యా ఛాత్రు, జిల్లా ఉద్యానవన అధికారి అనిత లతో కలిసి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, ఉద్యానవన - పట్టు పరిశ్రమ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంట సాగుకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని, కృత్రిమ కొరత సృష్టించడం, యూరియాను ప్రక్క దారి పట్టించడం వంటి అంశాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. యూరియా అధిక మొత్తంలో కొనుగోలు చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి సంవత్సరం జిల్లాలో చేస్తున్న పత్తి సాగు విస్తీర్ణానికి అనుగుణంగా కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని, అంచనా పంట దిగుబడి కంటే కొనుగోలు అధికంగా జరుగుతుందని, ఈ క్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు పంట సాగు, దిగుబడి సంబంధించి రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ నెల 31వ తేదీ లోగా వరి ధాన్యం సాగు ప్రారంభించాలని, సాగు ప్రారంభం కాని పక్షంలో ఇతర పంటల సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పత్తి పంట సాగులో అంతర పంటగా మునగ సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని, మునగ అంతర పంట సాగుకు ఉపాధిహామీ పథకం క్రింద గుంతలు, మొక్కలు నాటడం, నీటి సరఫరాకు సంబంధించి నగదు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో మొక్కజొన్న సాగు విస్తీర్ణం 70 ఎకరాల నుండి 300 ఎకరాలకు పెరిగిందని, అవసరం ఉన్న చోట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మొక్కజొన్నతో పాటు కందులు, పెసలు, మినుముల పంట సాగు విస్తీర్ణం పెరిగిందని తెలిపారు. ఆయిల్ పామ్ విస్తీర్ణంలో నమోదు చేసుకున్న విస్తీర్ణం కంటే సాగు విస్తీర్ణం తక్కువగా ఉందని, ఈ విషయంపై అధికారులు దృష్టి సారించాలని, ఆర్.ఓ.ఎఫ్. ఆర్. పోడు భూములలో ఆయిల్పామ్ పంట సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. వరి ధాన్యం పంట కోత నవంబర్ మొదటి వారం నుండి ప్రారంభించేందుకు అనుగుణంగా సాగు చేసేలా రైతులకు వివరించాలని, తద్వారా డిసెంబర్ నెలలో అకాల వర్షాల నుండి పంటను కాపాడుకునేందుకు వీలు ఉంటుందని తెలిపారు. రైతు భీమా పథకంలో రైతుల



నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, రైతు భీమా లబ్దిదారులకు జాతీయ కుటుంబ సంక్షేమ పథకం క్రింద 18-50సంవత్సరాల వయస్సు వరకు పరిహారం వస్తున్నందున, లబ్దిదారులు సంబంధిత తహశిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాట్రిక్స్ సి.ఈ.ఓ. ఉదయకుమార్, సంబంధిత అధికారులు, మ్యాట్రిక్స్ ప్రతినిధులు, పాల్గొన్నారు.




## మైనర్లకు బైక్ ఇస్తే.. తల్లితండ్రులపై కేసులు

**తాండూర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

మైనర్లు బైకులు నడిపితే వారిపై, వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడమే కాకుండా జరిమానాలు కూడా విధిస్తామని తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య తెలిపారు. సోమవారం తాండూర్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈమధ్య కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలలో ఎక్కువగా మైనర్ బాలురు ఉంటున్నారని అన్నారు. మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం. ఇది వారి ప్రాణాలకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదకరం అన్నారు. మైనర్లు బైకులు నడిపితే, వారిపై మోటారు వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయబడతాయి. అంతేకాకుండా వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకులపైనా కూడా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు వాహనాల యజమానులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ విషయంపై తాండూర్ సర్కిల్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపడతామని సీఐ పేర్కొన్నారు. మాదారం ఎస్ సౌజన్య ఉన్నారు.

## ఆశ్రయం ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తప్పవు

### దేవాపూర్‌లో పోలీసుల విస్తృత తనిఖీలు

**కాసిపేట, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామంలో గల గొల్లవాడ, రాంపూర్ ప్రాంతాల్లో సోమవారం మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి నేతృత్వంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. గ్రామాలలో ఎవరైనా అపరిచిత వ్యక్తులకు ఎవరైనా షెల్టర్ ఇస్తున్నారా అనే కోణంలో విచారించారు. గ్రామాల్లోని ప్రతి ఒక్కరి ఆధార్ కార్డుతో పాటు గుర్తింపు కార్డులను పరిశీలించారు. ఈ గ్రామాల్లో నివసించే ప్రజల ద్విచక్ర వాహనాలకు సంబంధించి డ్రైవింగ్, ఇన్సూరెన్స్ పత్రాలను పరిశీలించి పత్రాలు లేని 45 ద్విచక్ర వాహనాలను గుర్తించి జరిమానాలు విధించారు. నెంబర్ ప్లేట్లు లేని రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఈ సందర్భంగా మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు సైబర్ క్రైమ్, గంజాయి




నియంత్రణ, సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలు, ట్రాఫిక్ రూల్స్, కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై, గుడుంబా అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాపూర్, కాసిపేట, రామకృష్ణాపూర్ ఎస్ఐలతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్ కలెక్టర్‌ను సత్కరించిన తుడుందెబ్బ నాయకులు

**తాండూర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**



బెల్లంపల్లి నూతన సబ్ కలెక్టర్(రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్)గా బాధ్యతలు స్వీకరించిన మనోజ్ కుమార్‌ను సోమవారం తాండూర్ మండల తుడుందెబ్బ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కారించడం జరిగింది. తాండూర్ మండలంలోని ఏజెన్సీ గ్రామాల్లో ఆదివాసీలు ఎదుర్కొంటువు సమస్యలు పరిష్కారం అయ్యేలా చూడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ కొలవార్ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండిగ రవీందర్, తాండూర్ మండల అధ్యక్షుడు గోలిశెట్టి బాపు, ఆదివాసీ కొలవార్ సేవా సంఘం జిల్లా నాయకులు యపాల సమ్మయ్య, గడ్డం మణికుమార్ మండల నాయకులు ఊరడి మహేష్, అరికిల శంకర్, నాజయ్య పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

### కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం ఇజల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి ఆర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన సమస్యలపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. రెబ్బెన మండలం గోలేటికి చెందిన తిరుపతి తన పేరిట గల పట్టా భూమిని సింగరేణి సంస్థ భూ సేకరణ చేసినందున ఇట్టి భూమిలో 324 నీలగిరి చెట్లకు సంబంధించిన నష్ట పరిహారం ఇప్పించాలని కోరుతూ ఆర్జీ సమర్పించారు. సిర్పూర్(టి) మండలం డోర్‌పల్లికి చెందిన రుషి తన పేరిట చింతలమానేపల్లి మండలం రన్‌వెల్లి గ్రామ శివారులో గల లావుని పట్టా భూమిని వేరొక వ్యక్తి అక్రమంగా పట్టా పొందాడని అట్టి పట్టా రద్దు చేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చింతలమానేపల్లి మండలం బూరెపల్లికి చెందిన సునీత తాను పదవ తరగతి చదివానని, తనకు బూరెపల్లి గ్రామ డీలర్‌గా నియమించాలని దరఖాస్తు అందజేశారు. దహెగాం మండలం కమ్మర్‌పల్లికి చెందిన షాజియాబేగం తన భర్త తాతల పేరిట గల భూమిని తనకు తెలియకుండా పట్టా మార్చిడికి ప్రయత్నిస్తున్నందున నిలుపుదల చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. పెంచికలపేట మండలం ఎల్కపల్లికి చెందిన పెంటయ్య తాను సాగుచేస్తున్న ప్రభుత్వ భూమిని లావుని పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్(టి) మండలం డోర్‌పల్లికి చెందిన విఠల్ తన కుమారుడికి 9వ గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని, భూమికి పట్టా మజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు.

## సౌర విద్యుత్ ఏర్పాటుకు నివేదికలు రూపొందించాలి

### కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**



జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పాఠశాలలు, గురుకుల ఆశ్రమ వసతి గృహాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, నెలకు విద్యుత్ వినియోగం వంటి వివరాలను నిర్ణీత సమయంలో నమూనా తయారు చేసి,మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు చిర్రకుంటలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ గ్రామీణ బ్యాంకును శాఖను ప్రారంభించారు. బ్యాంకు సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలనీ. ఇందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. చేనేత వస్త్రాలను ధరించి, చేనేత కార్మికులను ప్రోత్సహించా లని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. 11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో బెజ్జూర్ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంస్థ-కోసిని, గోదావరిఖని వారిచే ఏర్పాటు చేసిన విక్రయ స్టాల్స్ ను ప్రారంభించారు. చేనేత వస్త్రాలను ధరించి, వారి కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పాటు అందించాలని,చేనేత వస్త్రాలు పూర్తిగా నాణ్యతతో ఉంటాయని, రాయితీ సైతం పొందవచ్చని చెప్పారు. మిల్లెట్, హనీ స్టాల్స్ ను పరిశీలించి నాణ్యమైన పదార్థాలను విక్రయించాలని సూచించారు. తర్వాత కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ,డేవిడ్, సబ్ కలెక్టర్ శ్రాద్ధ శుక్లా, జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఆర్డీవో లోకేశ్వర్ రావు లతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు.

# చేనేత కార్మికులను ప్రోత్సహిద్దాం





## కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

ఆసిఫాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
చేనేత వస్త్రాలు ధరించి చేనేత కార్మికులను ప్రోత్సహించు దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. 11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన బెజ్జూర్ చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంస్థ- కోసిని, గోదావరిఖని వారిచే ఏర్పాటు చేసిన విక్రయ స్టాల్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చేనేత వస్త్రాలను ధరించడం ద్వారా చేనేత కార్మిక కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పాటు అందించాలన్నారు. చేనేత వస్త్రాలు పూర్తిగా నాణ్యతతో కూడి ఉన్నాయని, కలెక్టరేట్ లోని అన్ని శాఖల ఉద్యోగులు, సందర్శకులు స్టాల్స్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. చేనేత వస్త్రాలను కొనుగోలు చేయడం ద్వారా మంచి రాయితీ పొందవచ్చు అని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిల్లెట్, హనీ స్టాల్స్ ను పరిశీలించి నాణ్యమైన పదార్థాలను విక్రయించాలని సూచించారు. అంతకుముందు ఆసిఫాబాద్ మండలం లోని వట్టి వాగు కాలనీ గిరిజన ప్రాథమిక పాఠశాల,ఆదర్శ పాఠశాలను డిడి రమాదేవితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా తరగతి గదులు రికార్డులను పరిశీలించారు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణిలో భాగంగా ప్రజల నుండి వినతులు స్వీకరించారు.



## ఆకలి తీర్చుతున్న బొజ్జన్న బువ్వ

ఉట్నూర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆదివాసి గిరిజన ప్రజలకు కాంగ్రెస్ నాయకులు 'బొజ్జన్న బువ్వ' పేరుతో సోమవారం భోజనం పెట్టారు. ఈ చర్య ద్వారా పేదల ఆకలి తీరుతుందని కాంగ్రెస్ పార్టీ ఉట్నూర్ మండల నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దుబ్బగూడలో దివ్యాంగ విద్యార్థులకు

## ఉచిత ఫిజియోథెరపీ సేవలు



చింతలమానేపల్లి, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
చింతలమనేపల్లి మండలం ఎంపీపీఎస్ దుబ్బగూడ లోని విభాగంలో సోమవారం నుండి దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఫిజియోథెరపీ సేవలు ప్రారంభమయ్యాయి. మండల విద్యాధికారి పోసాల జయరాజు తెలిపిన వివరాల ప్రకారం, ప్రతి నెల నాలుగు సార్లు ఈ సేవలు అందుబాటులో ఉంటాయి. 18 సంవత్సరాల లోపు ఉన్న దివ్యాంగ పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సునీల్ సేవలందించగా, ఐఈఆర్పి సంధ్యారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.

## షీ టీం భద్రతా అవగాహన



ఆసిఫాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఏఎస్పీ చిత్తరంజన్ ఆదేశాల మేరకు సోమవారం రెబ్బెన మండలంలోని గోలేటి బాలికల ఆశ్రమంలో షీ టీం భద్రతా అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏఎస్ఐ సునీత విద్యార్థినులకు భద్రతా చట్టాలు, డయల్ 100, సైబర్ క్రైమ్ నిరోధంపై సూచనలు అందించారు. ఆసిఫాబాద్ షీటీం నం. 8712670564, కాగజ్‌నగర్ నం. 8712670565 కు సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, షీ టీం సభ్యులు పాల్గొన్నారు.

13న నంది పాదం

## ఆలయంలో పూజలు

దిలావర్‌పూర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
కదిలి శివారులోని స్వయంభు నంది పాదం ఆలయంలో ఈనెల 13న ఆలయ వార్షికోత్సవంలో భాగంగా వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అర్జున్ రెడ్డి తెలిపారు. ఉదయం నుండి ఆలయంలో శివ మంగళ గౌరీ వ్రతం పూజా కార్యక్రమాలు అన్నదానం భక్త భజన మండలి పాటల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు హాజరై స్వామి వారి ఆశీర్వాదం తీసుకోవాలని సూచించారు.

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి




ఇచ్చోడ, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
జూన్ 05 వరకు కొత్తగా పట్టాదారు పాసు పుస్తకం పొంది, ఇప్పటి వరకు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని వారు మాత్రమే ఆగస్టు 13 లోగా దరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి క్రిష్ణపాల్ తెలిపారు. సోమవారం రైతు వేదికలో బీమా దరఖాస్తులను స్వీకరించారు. గతంలో బీమా పొందిన రైతులు మార్పులు చేర్పులకు లేదా నామిని చనిపోతే మార్పులకు ఈనెల 12లోగా దరఖాస్తు సమర్పించాలన్నారు. దరఖాస్తుకు రైతు భీమా ఫారమ్ రైతు పట్టాదార్ పాసు పుస్తకం లేదా తహసీల్దారు డిజిటల్ సంతకం అయిన ధ్రువపత్రం, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలు అవసరమని తెలిపారు. 18 నుండి 59 ఏళ్ల లోపు వారు మాత్రమే బీమాకు అర్హులని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు పంద్రం రేణుకా, మారుతి, నారాయణ స్వామి, గంగారాం పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

ఆసిఫాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే సూచించారు. సోమవారం ఆసిఫాబాద్ మండలం వట్టివాగు కాలనీలోని గిరిజన ప్రాథమిక పాఠశాల, దిశా ఆదర్శ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార నాణ్యత, తరగతి గదులు, రిజిస్టర్లు, పరిసరాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తరగతిలో వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నాలుగో తరగతి విద్యార్థులకు పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు సౌర కుటుంబం, గ్రహాల గురించి ఆంగ్లంలో వివరించ డంతో విద్యార్థులను అభినందించారు.

మిత్రుని కుటుంబానికి

## స్నేహితుల చేయూత

బజార్‌హత్నూర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
మండలకేంద్రానికి చెందిన అశోక్ అనే వ్యక్తి ఇటీవలే పురుగుల మందు తాగి మృతి చెందారు. ఈ నేపథ్యంలో అయన కుటుంబానికి 2003-04 సంవత్సరం కి చెందిన పదో తరగతి చిన్న నాటి స్నేహితులు మృతుని భార్య సుచరిత కు రూ.35వేలు సోమవారం ఆర్థిక చేయూతను అందించారు. ఈ సందర్భంగా ఆమె పేరు మీద బ్యాంకులో రూ.35 వేలు ఫిక్స్ డిపాజిట్ చేసి ఆహ పత్రంను ఆమెకు అందించారు. రానున్న కాలంలో పిల్లల భవిష్యత్తు కోసం ఈ చేయూత తోడ్పడుతుందన్నారు. కార్యక్రమంలో మిత్రులు గణేష్, గుంజాల లక్ష్మణ్, నరేష్, కుటుంబ సభ్యులు ఉన్నారు.






సమస్యలు పరిష్కరించాలని

## ఎంపీడీవోకు వినతి

తాండూర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
మండలంలోని బోయపల్లి గ్రామంలో గల ఎస్సీ కాలనీలో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం బిజెపి జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షం పడితే ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బోయపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ సర్వీస్ రోడ్ కిందికి ఉండడం వల్ల నీరు వెళ్లే మార్గంలో ప్రైవేటు వ్యక్తుల ఫామ్ హౌస్ లు ఉండడం వల్ల నీరు ఇండ్లలోకి వస్తున్నాయని ఫిర్యాదు చేశారు.



ప్రజల అవసరాల మేరకు

## ప్రభుత్వ పథకాలు అమలు

కల్యాణలక్ష్మి చెక్కులను అందజేసిన ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
ప్రభుత్వం ఏదైనా ప్రజల అవసరాలను గుర్తించి సంక్షేమ పథకాలను అందించడం జరుగుతోందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ అన్నారు. ఇందులో భాగంగానే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. సోమవారం స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 132 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆడపిల్లల పెళ్లిళ్లు చేసిన కుటుంబానికి ఆర్థిక భారం నుండి కాస్త ఉపశమనం కలిగించేందుకు ఒక లక్ష నగదు ఎంతో కొంత ఉపయోగపడుతోందని అన్నారు. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి త్వరితగతిన చెక్కులు అందేలా అధికారులు సహకరించాలని కోరారు. పేదవారు తమ ఆడపిల్లల పెళ్లిల్లు చేసేందుకు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతోనే కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను అందించడం జరుగుతుందన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, ఆర్డీవో స్రవంతి, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌పై ప్రయాణిస్తూ..

## రోడ్లలను పరిశీలిస్తూ..!

మరమ్మతులకు చర్యలు ఎమ్మెల్యే కోవ లక్ష్మి

తిర్యాణి, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి సోమవారం తిర్యాణి మండలంలోని కోయగూడ, చందుగూడ గ్రామాలను సందర్శించారు. మట్టి రహదారుల దుస్థితి కారణంగా, ఆమె తన కారులో కాకుండా ట్రాక్టర్ పై ప్రయాణించి పర్యటించారు. గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆమె, రహదారి సమస్యల పరిష్కారానికి త్వరలో చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# నులి పురుగుల నివారణతో మెరుగైన ఆరోగ్యం





నిర్మల్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
1 నుంచి 19 సంవత్సరాల వయసు ఉన్న వారందరికీ నులి పురుగుల నివారణ మాత్రలు అందించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సారంగాపూర్ మండలం చించోలి.బి సమీపంలోని ప్రభుత్వ బాలుర మైనారిటీ వసతి గృహ విద్యార్థులకు అంతర్జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆల్బెండజోల్ మాత్రల వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రతి సంవత్సరం విధిగా మాత్రలను తీసుకోవాలన్నారు. విద్యార్థులంతా ఆహారం తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని చెప్పారు. వ్యక్తిగత శుభ్రతనకు ప్రాధాన్యత ఇస్తూ, పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. వానాకాలం అనారోగ్యానికి గురికాకుండా ఉండేలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. విద్యార్థులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడుతూ, పాఠశాల, వసతి గృహాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల అన్ని కమిటీలను విద్యార్థులచే నిర్వహించాలన్నారు. పదవతరగతి విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. వసతి గృహాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రతీ రోజు విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్, ఇన్ చార్జి డీఈఓ పరమేశ్వర్, కార్యక్రమ నిర్వహణ అధికారికి నయానా రెడ్డి, వైద్యాధికారులు సౌమ్య,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలి**
**నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



## కలెక్టర్‌కు రాఖీ కట్టిన చిన్నారులు

ఆదిలాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, అదిలాబాద్ ఆధ్వర్యంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం, 'బేటీ బచావో -బేటీ పడావో' కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక రాఖీని తయారు చేసింది. ఈ రాఖీని సోమవారం అంగన్వాడీ పిల్లలు కలెక్టర్ రాజర్షి షాకు కట్టి, పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆడపిల్లలందరినీ చదివించాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని, డీడబ్ల్యూఓ మిల్కా పాల్గొన్నారు.

## ప్రయాణికురాలికి బ్యాగు అప్పగింత



ఉట్నూర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
ఉట్నూర్ బస్టాండులో బస్సులో మహిళా ప్రయాణికురాలు పోగొట్టుకున్న పర్స్, ఆర్టీసీ సిబ్బందికి లభించింది. కండక్టర్ రమణ పరిశీలించి, ఉట్నూర్ డిపో కానిస్టేబుల్స్‌కు అప్పగించారు. సోషల్ మీడియా ద్వారా తన బ్యాగ్ పోయినట్లు తెలిపిన ప్రయాణికురాలు, సోమవారం గుర్తింపు ఆధారాలతో వచ్చి తన బ్యాగ్‌ను తిరిగి అందుకున్నారు. ఆర్టీసీ సిబ్బంది నిజాయితీని ప్రశంసిస్తూ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## వనమహోత్సవం లక్ష్యాలను చేరుకోవాలి



బోథ్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
మండలంలోని పిప్పలదరి గ్రామ పరిధిలో వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం ఎంపీడీఓ రమేష్ పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను పరిరక్షించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏపీఓ జగదేరావు, ఈసీ మధుకర్, శ్యామ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## అటవీ బీట్లను పరిశీలిన

కెరమెరి, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి రేంజ్ జోన్‌లోని ఫారెస్ట్ బీట్లను సోమవారం ఎఫ్ఆర్ఓ మజారుద్దీన్ పరిశీలించారు. అటవీ, వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. వర్షాకాలంలో అడవులు, వన్యప్రాణులను స్మగ్లర్ల నుంచి రక్షించడానికి ప్రత్యేక నిఘా, రోజువారీ పర్యవేక్షణ, చెక్పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## బుద్ధ విహార్ పూజారులకు గౌరవ వేతనం ఇవ్వాలి



ఆసిఫాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
తెలంగాణలోని బుద్ధ విహార్ పూజారులకు ధూప, దీప నైవేద్యం గౌరవ వేతనం అందించాలని బుద్ధ విహార్ సమన్వయ సమితి జాతీయ అధ్యక్షులు అశోక్ సరస్వతి బౌద్ధ (నాగపూర్) అన్నారు. సోమవారం వాంకిడి, ఆసిఫాబాద్ బుద్ధ విహార్‌లను సందర్శించిన ఆయన, భారత రాజ్యాంగం అన్ని మతాలకు సమాన అవకాశాలు కల్పించిందని, దేవాలయ పూజారుల మాదిరిగానే బుద్ధ విహార్ పూజారులకు కూడా గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. తెలంగాణ దేవాదాయ శాఖకు రాష్ట్రంలోని బుద్ధ విహార్‌ల వివరాలను సేకరించి అందించడానికి కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

తిర్యాణి, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
తిర్యాణి మండల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తిర్యాణి రహదారి పనుల కోసం రూ.10 లక్షలు విడుదలయ్యాయని, మరిన్ని రూ.10 లక్షలు త్వరలో మంజూరు కానున్నాయని జిల్లా నాయకుడు జువ్వాజి అనిల్ గౌడ్ సోమవారం తెలిపారు. ఈ నిధుల మంజూరులో సహకరించిన ఎమ్మెల్సీ దండే విఠల్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇది మండల అభివృద్ధికి ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.





## భర్త మృతదేహాన్ని తెప్పించండి

నిర్మల్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
ఉపాధి కోసం గల్ఫ్ దేశం వెళ్లిన తన భర్త సంఘం సురేష్ గుండెపోటుతో మృతి 22 రోజులైనా మృతదేహం ఇండియాకు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఎన్నారై గల్ఫ్ బాధితుల సంఘం అధ్యక్షులు స్వదేశీ పరిపాల తో పాటు కలెక్టర్‌ను కలిసి కుటుంబ సభ్యులు ఆవేదన వెళ్ళక పెట్టారు. 22 రోజుల క్రితం గుండెపోటు రావడంతో అక్కడే మృతి చెందారని తమకు సమాచారం ఉందని, అక్కడికి ప్రభుత్వంతో మాట్లాడి మృతదేహం వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సురేష్ భార్యతో పాటు తండ్రి ఉన్నారు.

# అఘోరికి బెయిల్ మంజూరు



బెల్లంపల్లి, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)
ఎన్నో నెలలుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన లేడీ అఘోరీ అలియాస్ అల్లూరి శ్రీనివాస్ ఇటీవల జైలు పాలయ్యాడు. మహిళ ప్రొడ్యూసర్‌ను బెదిరించి డబ్బులు తీసుకున్నట్లు అతడిపై కేసు నమోదు అయింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు శ్రీనివాస్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచగా.. కోర్టు శ్రీనివాస్‌కు 14 రోజుల రిమాండ్ విధించింది. అది పూర్తయ్యాక కూడా మరో 14 రోజులు రిమాండ్ విధించింది. ఇక తాజాగా ఈ కేసులో అఘోరీకి ఊరట లభించింది. అఘోరి శ్రీనివాస్‌కు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అఘోరీ శ్రీనివాస్‌కు చేవెళ్ల కోర్టు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలిచ్చింది. మహిళ ప్రొడ్యూసర్‌ను బెదిరించిన కేసులో కోర్టు తీర్పునిచ్చింది. ఈ మేరకు రూ.5 వేల చొప్పున రెండు పూచీకతులు సమర్పించాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇదిలా ఉంటే అఘోరి శ్రీనివాస్ పై మరో రెండు పెండింగ్ కేసులు ఉన్నాయి. మొకిల కేసులో బెయిల్ వచ్చినా.. మరో రెండు కేసుల్లో అఘోరీ శ్రీనివాస్ జైల్లో ఉండనున్నట్లు తెలుస్తోంది.

**మహిళా ప్రొడ్యూసర్ నుంచి 10 లక్షలు...**

గతంలో రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలానికి చెందిన మహిళా ప్రొడ్యూసర్ అఘోరీపై చీటింగ్ కేసు పెట్టింది. 6 నెలల క్రితం ప్రొద్దుటూర్‌లోని ప్రగతి రిసార్ట్‌లో డిన్నర్‌కు వచ్చిన అఘోరి ఆమెకు పరిచయం అయ్యింది. తర్వాత తరుచూ ఆమెకు ఫోన్ చేసి వ్యక్తిగత వివరాలు తెలుసుకునేది. ఒక పూజ చేస్తే అంతా మంచి జరుగుతుందని మహిళా ప్రొడ్యూసర్‌కు మాయ మాటలు చెప్పింది అఘోరీ . క్షుద్ర పూజలు చేయడానికి అడ్వాన్స్‌గా రూ.5 లక్షలు తన అకౌంట్‌లోకి వేయించుకుంది. తర్వాత యూపీ ఉజ్జయినిలోని ఫాం హౌస్‌కి తీసుకెళ్లి పూజ చేసింది. అప్పుడు మరో రూ.5 లక్షలు తనకు ఇవ్వాలని డిమాండ్ చేసింది అఘోరీ. లేకపోతే పూజ విఫలమై కుటుంబం నాశనమవుతుందని లేడీ అఘోరీ ఆమెను భయపెట్టింది. ఆ మాటలకు భయపడిన ఆ మహిళ మరో రూ.5 లక్షలు అఘోరీకి ముట్టజెప్పింది. దీంతో పూజల పేరుతో ఆ మహిళ నుంచి 10 లక్షలు కాజేసి.. మోసం చేసిన కేసులో అఘోరిని అరెస్ట్ చేశారు.

**అఘోరీపై లైంగిక దాడి కేసు..**

లేడీ అఘోరిగా తిరుగుతున్న శ్రీనివాస్‌పై మరో రేప్ కేసు నమోదైంది. కరీంనగర్ కొత్తపల్లికి చెందిన ఓ యువతి అఘోరీ శ్రీనివాస్‌పై కేసు పెట్టింది. సనాతన ధర్మం పేరుతో పరిచయం చేసుకున్న శ్రీనివాస్.. తనకు కొండగట్టులో తాళి కట్టి అత్యాచారయత్నం చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. తనను బెదిరించి రూ.3 లక్షలు తీసుకున్నట్లు తెలిపిం ది. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించిందని, బలవంతంగా ప్రైవేట్ పార్ట్స్‌పై చేతులు వేసిందని బాధితురాలు ఆరోపించింది. దీంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు అఘోరీపై 64(1), 87 318(4) 351(2) సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి కూడా విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెండు కేసుల్లో అఘోరీ శ్రీనివాస్ జైల్లో ఉండనున్నట్లు తెలుస్తోంది.



## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
# ఘనంగా నిర్వహించాలి
### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య లతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జరగనున్న వేడుకలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన వారి జాబితా ఈ నెల 13వ తేదీలోగా సిద్ధం చేయాలని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గౌరవ వందనం, బ్యాండ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి, నస్పూర్ మండల తహశిల్దార్ సంయుక్త ఆధ్వర్యంలో కుర్చీల ఏర్పాటు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, జిల్లా విద్యాధికారి ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వ్యవసాయ-ఉద్యానవన, అటవీ, ఐ.సి.డి.ఎస్., పశుసంవర్ధక - మత్స్యశాఖ, వైద్య-ఆరోగ్య, భూభారతి, గ్రామీణాభివృద్ధి, విద్య-వయోజన విద్య, సంక్షేమశాఖలు, బ్యాంకర్స్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్-ఆర్థిక అక్షరాస్యత సంబంధించి ప్రగతి వివరాలతో స్టాళ్ళు ఏర్పాటు చేయాలని తెలిపారు. సందేశం రూపొందించడం కొరకు అన్ని శాఖల అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలను ఈ నెల 12వ తేదీ సాయంత్రం 4 గం౹ఎలోగా జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అధికారులు, అనధికారులు, ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, ప్రశంసా పత్రాల గ్రహీతలు, ప్రజలు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రశంసా పత్రాల పంపిణీ, పతాక ఆవిష్కరణ, వేదిక అలంకరణ, పుష్పగుచ్ఛాలు, వేదిక తయారీ, టెంట్, కుర్చీలు, సౌండ్ సిస్టమ్, మైక్, ప్రోటోకాల్ ప్రకారంగా ప్రముఖుల ఆహ్వానం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర ఏర్పాట్లు, అగ్నిమాపక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది వేడకలకు తప్పనిసరిగా హాజరు కావాలని, వేడుకలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## ఆరోగ్య పాఠశాలను
# సందర్శించిన ఎమ్మెల్యే

**ఇచ్చోడ, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ మండలంలోని బొరిగామ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలను సోమవారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గల ఆరోగ్య పాఠశాలలో భాగంగా నాటిన సేంద్రియ ఎరువులతో పండిస్తున్న మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే అనిల్ జాధవ్‌ను శాలువతో సన్మానించారు. ఆయన వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గండి రామన్న ఆలయ హుండీ
# ఆదాయం రూ.2.60లక్షలు



**నిర్మల్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని శ్రీ గండి రామన్న దత్త సాయి ఆలయంలో సోమవారం హుండీ లెక్కింపు జరిగింది. ఆలయ పర్యవేక్షకుల ఆధ్వర్యంలో జరిగిన ఈ లెక్కింపులో రూ.2,60,334 ఆదాయం సమకూరింది. ఈ లెక్కింపులో ఆలయ చైర్మన్, ఇంచార్జీ ఈఓ పాల్గొన్నారు.

# 'ప్రజావాణి' దరఖాస్తులను పరిష్కరించాలి





### ■ నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అన్ని శాఖల ఆధ్వర్యంలో నాటిన మొక్కలకు సంబంధించిన వివరాలను వెంట వెంటనే అప్డేట్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఎప్పటికప్పుడు వేగవంతంగా పూర్తి చేస్తూ ఉండాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల్లో అధికారులంతా భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలులోకి వచ్చిన ఉపాధ్యాయుల ఫేసియల్ రికగ్నైజింగ్ హాజరు పకడ్బందీగా అమలు చేయాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాలలకు తనిఖీలకు వెళ్లినప్పుడు ఈ అంశాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలన్నారు. అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి అధికారులు పాల్గొన్నారు.

## 'ఓటు చోరీ ప్రజాస్వామ్య హత్యా'?



**ఉట్నూర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

ప్రజల ఓటును చోరీ చేసి ఎన్నికల్లో గెలవడం ప్రజాస్వామ్య హత్యా అని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ అన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి మాట్లాడుతూ, రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దేశ ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తుందన్నారు.

## పీజీ, డిగ్రీ కోర్సుల దరఖాస్తు
# గడువు పొడిగింపు

**బెల్లంపల్లి, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**



బెల్లంపల్లి ప్రభుత్వ కళాశాలలో కాకతీయ విశ్వవిద్యాలయం దూరవిద్య పీజీ, డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తు గడువును సెప్టెంబర్ 10 వరకు పొడిగించినట్లు ప్రిన్సిపల్ శంకర్ తెలిపారు. స్టడీ సెంటర్ కోడ్ నెంబర్ 770 (పీజీ), 043 (డిగ్రీ) ద్వారా సంబంధిత వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని, ధృవపత్రాలను కళాశాలలో అందజేయాలని సూచించారు.

## దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు

**ఆసిఫాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తానమి ఎమ్మెల్సీ దండె విఠల్ అన్నారు. సోమవారం సిర్పూర్(టి) గ్రామ పంచాయతీలో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ నిరుపేదకు దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి తీరుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటి నెరవేరుస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల కోసం దళారులను నమ్మవద్దని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించిన వెంటనే దశల వారీగా నగదు బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని ఎవరినీ ఆశ్రయించవద్దని సూచించారు. అనంతరం లబ్ధిదారు లకు మంజూరు



పత్రాలు అందజేశారు. అనంతరం కాలనీల్లో పర్యటించారు. రైల్వే స్టేషన్ వెళ్లే రహదారిపై డ్రైనేజీ నిర్మాణానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. బస్టాండు ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్‌కు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. కమిటీ సభ్యులు తుల సీరాం, రాజారాం, సలీం, గణపతి, సత్యనారాయణ, ఎంపీడీఓ సత్యనారాయణ, ఏఈ షగియోద్దీన్, ఈవో తిరుపతి పాల్గొన్నారు.

## ఢిల్లీలో పెద్దపల్లి ఎంపీ
# గడ్డంవంశీకృష్ణ అరెస్ట్

**మంచిర్యాల, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

ఓట్ల చోరీ అంశంపై బీహార్‌లో ఓట్ల జాబితా సవరణకు నిరసనగా ఢిల్లీలో ఇండియా కూటమి ర్యాలీలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎన్నికల కమిషన్ కార్యాలయానికి వెళ్తున్న తమను అడ్డుకున్నారని, ప్రధాని మోదీ పోలీసులను ఉపయోగించుకొని సర్కారును నడిపిస్తున్నారని సోమవారం ఆయన ఆరోపించారు. ఎన్నికల సంఘం, బీజేపీలు కలిసి ఓటు చోరీకి పాల్పడ్డారని ఆధారాలతో బ యటపెట్టిన రాహుల్ గాంధీకి, ఆయన ప్రారంభించిన ఓటు చోరీ వ్యతిరేక ఉద్యమానికి మద్దతు ఇవ్వాలన్నారు.

# అంగన్వాడీ ఆయాలకు టీచర్స్‌గా పదోన్నతి కల్పించాలి

**నిర్మల్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

నిర్మల్‌లో అంగన్వాడీ ఆయాలుగా ఐదేళ్లుగా పనిచేస్తున్న వారికి టీచర్స్‌గా పదోన్నతి కల్పించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందించారు. అర్హులైన ఆయాలకు పదోన్నతులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు శైలజ, లావణ్య, రమ్య, భాగ్య, స్వరూప, చందన, లత కలెక్టర్ తో సమావేశంలో పాల్గొన్నారు.



# నులి పురుగుల నివారణతో మెరుగైన ఆరోగ్యం



- నులిపురుగుల నిర్మూలనకు కృషి చేయాలి
- పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**
నులి పురు గుల నివారణతోనే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నులి పురుగుల ద్వారా శరీరంలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, బరువు తగ్గడం వంటి ఇబ్బందులు తలెత్తుతాయని, నులి పురుగుల నివా రణకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అపరిశుభ్రత వల్ల నులి పురుగుల వ్యాప్తి జరుగుతుందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పీహెచ్‌సీలు, ఆసుపత్రులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు మాత్రలు అందించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. నులి పురుగులు పిల్లల మానసిక ఆరోగ్య పరిస్థితిపై ప్రభావం చూపుతాయని, ఎలాంటి అశ్రద్ధ చేయకుండా వైద్యుల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. వంద శాతం మాత్రల పంపిణీ పూర్తి చేయాలన్నారు. 1 నుండి 19 ఏళ్ల వయసున్న ప్రతి ఒక్కరికీ నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్య ఆరోగ్యశాఖ తో పాటు సంబంధిత ప్రభుత్వ విభాగాలు, ప్రైవేట్ పాఠశాలలు ,కళాశాలల యాజమాన్యాలు ఈ రోజు మాత్రలు వేయడం జరుగుతుందని, పిల్లలలో నులిపురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి మందగించడం తదితర ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల చదువుపై ఏకాగ్రత కోల్పోతారని అన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగ న్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉన్నాయని పిల్లలందరికి కేంద్రాల లోనే మాత్రలు వేయాలని, ఇంటికి తీసుకెళ్లరాదని అన్నారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాలలోపు 2,06,127 మంది పిల్లలు ఉన్నారన్నారు. రెసిడెన్షియల్ విద్యా సంస్థల రీజనల్ కోఆర్డినేటర్లను కార్యక్రమంలో భాగస్వామ్యం తో విజయవంతం చేయాలనీ అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖాధికారి నరేందర్ రాథోడ్, డీఈఓ శ్రీనివాస్, సాధన, తదితరులున్నారు.



## బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఆసిఫాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఆసిఫాబాద్ మండలం చిర్రకుంటలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు నూతన శాఖను సోమవారం రీజియన్ మేనేజర్ గిర్మాజీ నాయక్‌తో కలిసి ప్రారంభించారు. గ్రామీణ ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని, మహిళలు ప్రభుత్వ రుణ పథకాలను ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, బ్యాంకు సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌లో భారీ వర్షం

**కాగజ్‌నగర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ పట్టణంలో సోమవారం సాయంత్రం నుండి కురుస్తున్న భారీ వర్షం, ఈదురు గాలుల కారణంగా ట్రాన్స్‌కో అధికారులు గంటపాటు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అధిక ఎండల తీవ్రత నుండి ఉపశమనం లభించినా, రహదారులన్నీ జలమయమై, నాలీలు, ఒర్రెలు నిండుగా ప్రవహిస్తున్నాయి. వర్షం కారణంగా రోడ్లపైనే చిక్కుకుపోయారు.

# కొమురం భీం ప్రాజెక్టుకు గేట్లు ఎత్తి నీటి విడుదల

**ఆసిఫాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ప్రాజెక్టుకు జలకళ సంతరించుకుంది. గత రెండు రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో కొమురం భీం ప్రాజెక్టుల్లోకి భారీ వరద వచ్చి చేరుతోంది. దీంతో సోమవారం అధికారులు ప్రాజెక్టులోని గేట్లు ఎత్తి నీటిని కిందికి వదిలారు. ప్రాజెక్టు నీటి మట్టం 243 మీటర్లు కాగా.. ప్రస్తుతం 237.25 మీటర్లకు చేరింది. ప్రాజెక్టు మొత్తం కెపాసిటీ 10. 393 టీఎంసీలు కాగా ప్రస్తుతం ఇన్లో 5.545 క్యూసెక్కులు ఉండటంతో 0.1 మీటర్లు మేర ఒక గేటు ఎత్తి 205 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో దిగువ ప్రాంతాల్లో గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని



ప్రాజెక్టు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# జోన్ లెవెల్ బెస్ట్ క్లబ్‌గా తాండూర్ వాసవి క్లబ్



### ఉత్తమ కార్యదర్శిగా కొడిప్యాక మాదురి

**తాండూర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**
జోనల్ స్థాయి ఉత్తమ క్లబ్ గా అందూర్ వాసవి క్లబ్ ఎంపికై ఆవార్డు గెలుచుకున్నది. ఆదివారం రాత్రి మంచిర్యాల కేంద్రంలోని విశ్వనాథ ఆలయం కాలక్షేప మండపంలో వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఆదేశానుసారం జోన్ సోషల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆసిఫాబాద్, తాండూర్, బెల్లంపల్లి, మందమర్రి, రామకృష్ణాపూర్ క్లబ్ లలో ఉత్తమ క్లబ్ గా తాండూర్ క్లబ్ ఎంపికై ఆవార్డును గెలుచుకున్నది. ఉత్తమ కార్యదర్శిగా తాండూర్ వనిత సింధూర్ క్లబ్ కార్యదర్శి కోడిప్యాక మాదురి ఎన్నికై ఆవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ అధికారి వాసవియన్ కలికోట శ్రీనివాస్ అబ్జర్వర్ గా కొంకుముట్టి వెంకటేశ్వర్లు గౌరవ అతిథిగా జిల్లా వైస్ గవర్నర్ పుల్లూరి బాల్మోహన్ కార్పొరేట్ వైస్ చైర్మన్ కే సంతోష్ కుమార్ కార్యక్రమ నిర్వాహకురాలు జోన్ చైర్మన్ మేడి లావణ్య రాము తాండూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు మధుసూదన్, కార్యదర్శి మని కృష్ణ, కోశాధికారి మహేష్, బాపూజీ, చంద్రశేఖర్, గణేష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## 'దాడి కేసులో నాకు సంబంధం లేదు'

**నెన్నెల, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం అవడం గ్రామంలో తల్లి అక్రమసంబంధం మరో వ్యక్తితో కొనసాగిస్తుంది అనే నెపంతో మానసిక వేదనకు గురై పురుగుల మందు తాగి దుర్కి అనిల్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. అనిల్ ఆత్మహత్యతో కోపోద్రికులైన అతని కుటుంబ సభ్యులు మరణానికి కారణమైన వ్యక్తి ఇంటి ముందు శవాన్ని ఉంచి ఇంటిపై దాడి చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని దాడికి పాల్పడిన పలువురుపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో దాడికి సంబంధంలేని సుమారు 27 మందిపై అక్రమ కేసు పెట్టారని ఆరోపిస్తూ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామిని సోమవారం హైదరాబాదులోని తన కార్యాలయంలో మంచిర్యాల జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు గుంట శ్రీశైలం ఈ సంఘటనపై పలు విషయాలు ఎమ్మెల్యేకు స్వయంగా తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే వినోద్ సానుకూలంగా స్పందిస్తూ అనిల్ కుటుంబాన్ని పరామర్శిస్తానని చెప్పడమే కాకుండా కేసు గురించి పూర్తి వివరాలు తెలుసుకొని కేసులో సంబంధంలేని వ్యక్తుల పేర్లను తొలగించడానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్లు గుంట శ్రీశైలం తెలిపారు.

## కస్తూరిబా పాఠశాల ఆకస్మిక తనిఖీ

**దండేపల్లి, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా విద్యాశాఖ జెండర్ క్వాలిటీ కోఆర్డినేటర్ విజయలక్ష్మి సోమవారం దండేపల్లి మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె పాఠశాల రికార్డులను పరిశీలించడంతో పాటు వంటగదిని సందర్శించి, నిర్వాహకులకు తగిన సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో కస్తూరిబా స్పెషల్ ఆఫీసర్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.



# ముఖ్యమంత్రి దత్తత జిల్లాకే తక్కువ రుణాలు

### బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి
### బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్

**ఇచ్చోడ, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**
ముఖ్యమంత్రి దత్తత జిల్లా ఆదిలాబాద్ జిల్లా పై సీఎం చిన్నచూపు చూడొద్దని, ఆదిలాబాద్ జిల్లాకి మహిళ సంఘాలకు వడ్డీ లేని రుణాలు రూ.8 కోట్లు అందిస్తే, పక్కన ఉన్న నిర్మల్ జిల్లాకి రూ.22 కోట్లు అందించడం సమంజసం కాదన్నారు. ఇచ్చోడ మండలంలోని కామగిరి గ్రామంలో గతంలో కేసీఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన మహిళ సమై ఖ్య భవనాన్ని ఎమ్మెల్యే సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభు త్వ హయాంలోనే మహిళకు అన్ని విధాలు గా అభివృద్ధి జరిగిందన్నారు. మహిళ సం ఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేసి వారి కొరకు సమైఖ్య భవనాలను అందజేసింది కేసీఆర్ అని గుర్తుచేశారు.



# బ్లాక్ ఔట్ ఫిట్‌లో అందాల త్రిప్తి



'యానిమల్' సినిమాతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్‌గా మారిన త్రిప్తి డిమ్రి ఆ వెంటనే బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసింది. ఇంకా ఆమె చేతిలో చాలా సినిమాలే ఉన్నాయి. ముఖ్యంగా ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో రూపొందుతున్న స్పిరిట్ సినిమాలో త్రిప్తి డిమ్రిని హీరోయిన్‌గా ఎంపిక చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. బాలీవుడ్‌లో ఇటీవల ఈమె నటించిన సినిమాలు వరుసగా వచ్చాయి. అయితే యానిమల్ సినిమా తెచ్చి పెట్టిన స్థాయిలో మరే సినిమా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. అయినా కూడా సినిమాలు చేస్తూ తన ప్రయత్నాలు చేస్తుంది. యానిమల్ తర్వాత మళ్లీ ఇన్నాళ్లకు ఒక బిగ్ ప్రాజెక్ట్‌లో నటించే అవకాశం దక్కడంతో త్రిప్తి డిమ్రి ఆ ప్రాజెక్ట్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తుంది. ఈ ఏడాది చివరి నుంచి స్పిరిట్ సినిమా పట్టాలెక్కే అవకాశాలు ఉన్నాయని దర్శకుడు సందీప్ రెడ్డి వంగ ప్రకటించాడు. త్రిప్తి డిమ్రి సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తుంది. యానిమల్ సినిమా తర్వాత సోషల్ మీడియాలో ఈమె ఫాలోయింగ్ విపరీతంగా పెరిగింది. అందుకు తగ్గట్లుగానే ఈ అమ్మడి జోరు, అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంది. ఆకట్టుకునే అందంతో పాటు, గ్లామర్ ఔట్ ఫిట్ లో ఆకట్టుకునే రూపం ఈ అమ్మడి సొంతం. అందుకే ఈ అమ్మడికి వరుసగా సినిమా ఆఫర్లు వస్తున్నాయి. సోషల్ మీడియాలో ఇలాంటి అందమైన ఫోటోలు షేర్ చేయడం ద్వారా ఆకట్టుకుంటూ ఉంది. అందమైన ముద్దుగుమ్మ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న ఫోటోలు వీడియోల కారణంగా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. అందాల ఔట్ ఫిట్ లో త్రిప్తి డిమ్రి ఆకట్టుకుంటుందని మరోసారి ఈ బ్లాక్ డ్రెస్ ఫోటోలతో నిరూపితం అయిందని అభిమానులు, నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సాధారణంగానే త్రిప్తి డిమ్రి చాలా అందంగా ఉంది. ఈ అమ్మడి అందంను మరింతగా పెంచే విధంగా బ్లాక్ డ్రెస్ ఉందని, క్లీ వేజ్ షో చేస్తూ, థైస్ ను ఎక్స్‌పోజ్ చేయడం ద్వారా త్రిప్తి చూపు తిప్పనివ్వడం లేదు. ఆమె మేకోవర్ తో పాటు, హెయిర్ డ్రెస్సింగ్ సైతం చాలా అందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందం తో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. అందుకే ఏ ఔట్ ఫిట్‌లో అయినా ఈ అమ్మడు చాలా అందంగా ఉంటుంది. యానిమల్ సినిమాలో బోల్డ్ గా నటించిన ఈ అమ్మడి నుంచి ఎప్పుడూ అభిమానులు గ్లామర్ ను కోరుకుంటున్నారు. అందుకే తన ఇంతకు ముందు సినిమాలు, ప్రస్తుతం చేస్తున్న సినిమాల్లో సైతం గ్లామర్‌గా కనిపించేందుకు గాను ఆసక్తి చూపిస్తున్నట్లుగా తెలుస్తోంది. త్రిప్తి డిమ్రి యానిమల్ సినిమాకు ముందు వెబ్ సిరీస్‌లో నటించింది. ఆ వెబ్ సిరీస్ పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. అంతే కాకుండా అంతకు ముందు ఆమె చేసిన ఏ ప్రాజెక్ట్ ఆమెను స్టార్‌గా నిలపలేదు. సుదీర్ఘ ఎదురు చూపుల తర్వాత లక్కీగా త్రిప్తి డిమ్రికి యానిమల్ ఛాన్స్ దక్కి ఒక్కసారిగా పాపులర్ అయింది. ఆ సినిమాలో రణబీర్ కపూర్‌కి జోడీగా నటించిన రష్మిక మందన్న కంటే కూడా గ్లామర్ పాత్రలో నటించి, బోల్డ్ సీన్స్ చేసిన త్రిప్తి డిమ్రికి ఎక్కువ గుర్తింపు దక్కింది. సోషల్ మీడియాలో ఈ అమ్మడి జోరు ఓ రేంజ్ పెరిగింది. అందుకు తగ్గట్లుగానే అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంది. అంతే కాకుండా అందమైన ఫోటోలు, వీడియోలను షేర్ చేయడం ద్వారా సినిమాల్లోనూ బలమైన పాత్రలు వస్తున్నాయి. స్పిరిట్ సినిమా తర్వాత త్రిప్తి బాలీవుడ్‌లో మరింత బిజీగా మారే అవకాశాలు ఉన్నాయి.



## ప్రభాస్ పెళ్లి ఫిక్స్..

టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, డార్లింగ్ ప్రభాస్ పెళ్లి ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్. ప్రభాస్ పెళ్లి గురించి గత పదేళ్లుగా సినీ అభిమానుల్లో, మీడియాలో చర్చ జరుగుతూనే ఉంది. ఎంతలా అంటే ప్రతి సినిమా ఇంటర్వ్యూలో, ప్రమోషన్స్ లో ప్రభాస్ పెళ్లి గురించి అడగడంఆనవాయితీ అయిపోయింది. ఎన్నిసార్లు అడిగినా ప్రభాస్ నవ్వుతూ.. ఆ ప్రశ్నను దాటేయడం కూడా కామన్ అయిపోయింది. ఈ క్రమంలో ఆయన పెద్దమ్మ శ్యామలా దేవి ప్రభాస్ పెళ్లి గురించి క్లారిటీ ఇచ్చారు. తాజాగా మీడియాతో మాట్లాడిన ఆమె.. బయట అమ్మయ్యా, సినిమా అమ్మాయా అనేది తెలియదు కానీ, ప్రభాస్ పెళ్లి మాత్రం ఖచ్చితంగా జరుగుతుంది అని చెప్పారు. దీంతో డార్లింగ్ ఫ్యాన్స్ తెగ సంబరపడిపోతున్నారు. గతంలో కూడా శ్యామలా దేవి పలు సార్లు ప్రభాస్ పెళ్లి గురించి మీడియా ముందు మాట్లాడారు. . "ప్రభాస్ పెళ్లి చేసుకోవడానికి సిద్ధంగానే ఉన్నాడు. సరైన అమ్మాయి దొరికిన వెంటనే పెళ్లి చేస్తాం" అని చెప్పారు. ఒకానొక సందర్భంలో ప్రభాస్ పెళ్లి గురించి ఆయన సోదరుడు కూడా స్పందించారు. "ప్రభాస్ పెళ్లి చేసుకుంటాడు, కానీ సరైన సమయం కోసం చూస్తున్నాడు" అని అన్నారు. ప్రభాస్ పెళ్ళికి సంబంధించి అనేక రకాల రూమర్లు కూడా వైరల్ అయ్యాయి. పలు హీరోయిన్లతో రిలేషన్ షిప్ లో ఉన్నట్లు వార్తలు వచ్చాయి. 'బాహుబలి' సినిమా తర్వాత ప్రభాస్, హీరోయిన్ అనుష్క మధ్య ఏదో ఉందని, వాళ్లిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని చాలా కథనాలు వచ్చాయి. ఆ తర్వాత కృతి సనన్ ని ప్రేమిస్తున్నారని, ఆమెను పెళ్లి చేసుకోబోతున్నారని వార్తలు వచ్చాయి. ఇలా సోషల్ మీడియా ప్రభాస్ కి చాలా సార్లు పెళ్లి చేసింది. కానీ ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదు. ప్రస్తుతం ప్రభాస్ వరుస సినిమా షూటింగ్‌లతో చాలా బిజీగా ఉన్నారు. 'కల్కి 2898 AD', 'రాజా సాబ్', 'ది రాజా డీలక్స్' వంటి పెద్ద సినిమాలు చేస్తున్నారు. ఈ బిజీ షెడ్యూల్ వల్ల కూడా పెళ్లి గురించి ఆలోచించడానికి ఆయనకు సమయం దొరకడం లేదని కొంతమంది అభిప్రాయపడుతున్నారు. ఏదేమైనా, ప్రభాస్ పెళ్లి చేసుకోబోయే రోజు కోసం అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ఆరోజు ఎప్పుడు వస్తుందో, ఆ అదృష్టవంతురాలు ఎవరో అనేది కాలమే నిర్ణయించాలి. ఇదిలా ఉంటే ఎంత స్టార్ డమ్ ఉన్నప్పటికీ ప్రభాస్ చాలా కామ్ గా, సింపుల్ గా ఉంటారు. అందుకే ఆయనను అందరూ డార్లింగ్ అని పిలుస్తారు.



## మాస్ జాతర షురూ..

రవితేజ లేటెస్ట్ మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ 'మాస్ జాతర' టీజర్ వచ్చేసింది. వింటేజ్ రవితేజ వైబ్స్ తో టీజర్ అమాంతం ఆకట్టుకుంటుంది. పోలీస్ గెటప్ లో రవితేజ మాస్ యాక్షన్, డైలాగ్స్ అలరిస్తున్నాయి. గుండాలను చితకబాదుతూ తన మాస్ స్టైల్ ని మరోసారి చూపించారు రవితేజ. టీజర్ చూస్తుంటే 'మాస్ జాతర' ఒక పక్కా కమర్షియల్ ఎంటర్ టైనర్ అని తెలుస్తోంది. యాక్షన్ తో పాటు కామెడీ, రొమాన్స్ పుష్కలంగా ఉంటాయని అర్థమవుతోంది. 'ధమాకా' సినిమాతో హిట్టు కొట్టిన రవితేజ-శ్రీలీల జోడీ మరో సారి కలిసి నటించారు. టీజర్ వీరిద్దరి మధ్య కామెడీతో కూడిన రొమాంటిక్ సన్నివేశాలు నవ్వులు పూయించాయి. టీజర్ చూసిన ఫ్యాన్స్ వింటేజ్ రవితేజ ఈజ్ బ్యాక్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇప్పటివరకు రవితేజ క్రాక్, విక్రమార్కుడు, వాల్తేరు వీరయ్య ఇలా పలు సినిమాల్లో పోలీస్ ఆఫీసర్ పాత్రలో ఆకట్టుకున్నారు. ఇప్పుడు 'మాస్ జాతర' సినిమాతో మరోసారి పోలీస్ ఆఫీసర్ గా అలరించబోతున్నారు. టీజర్ తో పాటు విడుదల తేదీని కూడా అనౌన్స్ చేశారు మేకర్స్. వినాయకచవితి సందర్భంగా ఆగస్టు 27న థియేటర్స్ లో విడుదల కానున్నట్లు తెలిపారు. సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై సూర్యదేవర నాగవంశీ- సాయి సౌజన్య సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇందులో శ్రీలీల హీరోయిన్ గా నటించగా.. సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ రవితేజ తండ్రి పాత్రలో నటించారు. భాను బోగరపు ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో మ్యూజికల్ హిట్ కొట్టిన భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. టీజర్ భీమ్స్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. 'రావణాసుర', 'టైగర్ నాగేశ్వరరావు', 'ఈగల్' వంటి సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో రవితేజకు ఈ సినిమా సక్సెస్ కీలకంగా మారింది. టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్ చూస్తుంటే ఈ సినిమా తప్పకుండా ప్రేక్షకులను అలరిస్తుందని అంచనా వేస్తున్నారు.



# దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి : ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా

**ఉట్నూర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

గిరిజన దర్బార్ కార్యక్రమంలో అందిన దర ఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా అన్నారు. సోమవారం ఐటీడీఏ ప్రాంగణం లోని పీఓ ఛాంబర్ లో సంబంధిత అధికారులతో కలసి దర్బార్ లో పాల్గొన్నారు. గిరిజనులు ఆయా సమస్యల పరిష్కారం కోసం వేరు వేరుగా అర్జీలను పీఓ అందించారు. దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి తగు న్యాయం చేయాలనీ అధికారులను ఆదేశించారు. బేలకు చెందిన హరిత బి.ఎడ్, టెట్ పాస్ అయి ఉన్నానని సిఆర్టి ఉద్యోగం కావాలని అర్జీ పెట్టుకుంది. ఇంద్రవెల్లి మండలం జాలం తాండాకు చెందిన రేణుక ఏఎన్ఎం చేసి ఉన్నానని ఏదైనా ఆశ్రమ పాఠశాలలో ఉద్యోగం కల్పించాలని అర్జీ అందించింది. గాదిగూడ మండలంలోని ఝరి గ్రామానికి చెందిన కుడిమేత అశ్విని గురుకులంలో సీటు కావాలని అర్జీ రూపంలో పీఓ కు అందించి విన్నవించింది. అదే మండ లానికి చెందిన ఆత్రం భగవంతు రావు తనది నిరుపేద కుటుంబమని, కుటుంబాన్ని ఆదుకునేందుకు ఏదైనా ఆశ్రమ పాఠశాలలో వాచ్మెన్ గా ఉద్యోగం ఇవ్వాలని అర్జీ ఇచ్చాడు. మక్కాగుడా కు చెందిన కుంర సంగీత తన గ్రామంలో ఆశా వర్కర్ గా ఉద్యోగం ఇప్పించాలని, కడెం మండలం ధర్మాజీపేటకు చెందిన మౌనిక తనకు సొంత ఇల్లు లేదని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, ఉట్నూర్ మండలానికి చెందిన ఆత్రం విజయలక్ష్మి జిఎన్ఎమ్ చేసి ఉన్నానని ఏదైనా ఆశ్రమాలలో ఉద్యోగం కల్పించాలని అర్జీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.



## ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

### నులిపురుగుల నిర్మూలన మాత్రలు వేసుకోవాలి

### విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసిన ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

**ముథోల్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

మండలంలోని సుంక్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో సోమవారం నేషనల్ డీ వార్మింగ్ డేను వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ సంయుక్తంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రామారావు పటేల్ హాజరై, మాట్లాడారు. చిన్నారుల్లో నులిపురుగులను నివారించి, రక్తహీనత సమస్యను తగ్గిం చేందుకు ప్రతి ఏడాది నేషనల్ డీ వార్మింగ్ డే ను పురస్కరించుకొని అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తారని, రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ సెంటర్లు, స్కూళ్ల, కాలేజీల్లో 1 నుంచి 19 ఏండ్ల లోపు విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా మాత్రలను అందజేయనుందినీ తెలిపారు. మాత్రలు తీసుకొని విద్యార్థుల కోసం ఆగస్టు 18న మరోసారి మాపప్ డే నిర్వహించి మాత్రలను అందించనున్నారని తెలియజేశారు. అనంతరం సుంక్లి గ్రామ దేవత నాగమ్మ ఆలయాన్ని దర్శించు కొని, పూజలు నిర్వహించారు.

## కేజీబీవీ విద్యార్థిని ఆత్మహత్య

**జైపూర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

జైపూర్ మండలం వేలాలలో విషాదం చోటు చేసుకుంది. కేజీబీవీలో 8వ తరగతి చదువుతున్న లక్ష్మీ ప్రసన్న (13) అనారోగ్యం కారణంగా ఆత్మహత్య చేసుకుంది. పంటి, చెవి నొప్పితో బాధపడుతున్న బాలిక, అనారోగ్యం వల్ల చదువుపై ఆసక్తి కోల్పోయి మనస్తాపానికి గురై ఇంట్లో ఉరివేసుకుందని ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. తండ్రి బాలికకు మంచిర్యాలలో చికిత్స చేయించినట్లు వెల్లడించారు.

# వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

## టీజీ ఎంపీడీసీఎల్ డైరెక్టర్

**నిర్మల్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలను అందించాలని టీజీ ఎంపీడీసీఎల్ డైరెక్టర్ టి.మధుసూదన్ అన్నారు. సోమవారం నిర్మల్ పట్టణంలోని పెన్షన్ల భవనంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిర్మల్ జిల్లాలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను మండల వారీగా సమీక్షించి న డైరెక్టర్ పనులను పారదర్శకంగా వేగంగా పూర్తి చేయాలని సూచించారు. వ్యవసాయ కనెక్షన్లను త్వరగా మంజూరు చేయాలని లూస్ పోల్స్ ను సరిచేసి ప్రమాదవ జరగకుండా చూసుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఆటంకాలు లేకుండా జాగ్రత్త తీసుకోవాలని




మొబైల్ యాప్ లపై ఆన్లైన్ బిల్లులపై విస్తృతంగా అవగాహన కల్పించాలని విద్యుత్ శాఖ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి సలియా నాయక్ అధికారులు వెంకటేశ్వర్లు నాగరాజు విద్య శాఖ సిబ్బంది ఉన్నారు.

# నులిపురుగు నిర్మూలనకు చర్యలు



**మంచిర్యాల, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

నులిపురుగు నిర్మూలనకు చర్యలను చేపట్టామని, ఇందులో భాగంగా జి ల్లాలోని పాఠశాలల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను వేస్తున్నమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజ్ అన్నారు. నస్పూర్ పట్టణంలోని ఫ్లడ్ కాలనీలో గల ప్రైవేట్ పాఠశాలలో సోమవారం అల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరీష్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఒకటి నుంచి 19 ఏళ్ల వయస్సు గల లక్ష 58వేల 470 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను తినిపించనున్నట్లు తెలిపారు. పాఠశాలల విద్యార్థులచే ఈ మాత్రలు తినిపించడానికి అంగన్ వాడి కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు, బయట ఉన్న పిల్లలకు అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలు, వై ద్య సిబ్బంది ఇవ్వనున్నారన్నారు. ప్రతి పాఠశాలలో ఒక నోడ ల్ టీచరును ఎంపిక చేసి పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ఏడాదిలో రెండు సార్లు నులిపురుగు నిర్మూలన కార్యక్రమాల చేపట్టుతున్నట్లు తెలిపారు. జిల్లా ఉప వైద్యధికారి అనిత, డాక్టర్ శివ ప్ర తాప్, కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ నాందేవ్, ఆరోగ్య కార్య కర్తలు పద్మ, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ఓటు చోరీపై కాంగ్రెస్ ఉద్యమానికి మద్దతు ఇవ్వండి

### 13న పవర్ పాయింట్ ప్రెజెంటేషన్

### నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు

**నిర్మల్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ఎన్నికల సంఘం, బీజేపీ లు కలిసి ఓటు చోరీకి పాల్పడ్డారని ఆధా రాలతో బయట పెట్టిన రాహుల్ గాంధీకి, ఆయన ప్రారంభించిన ఓటు చోరీ వ్యతిరేక ఉద్య మానికి ప్రజలు తమ మద్దతు ఇవ్వాలని నిర్మల్ జిల్లా ప్రజలకు డీసీసీ అధ్యక్షులు కుచాడి శ్రీహరి రావు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆదివారం రాత్రి ఢిల్లీలోని కాంగ్రెస్ కార్యాలయంలో పాత్రికేయులు, మేధావులు, ప్రజాస్వామ్యపరిరక్షకు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ సమావేశంలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలో ఓటు చోరీ ఏ విధంగా జరిగిందో ఆధారాలతో చూపించడం జరిగిందన్నారు. మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు మంజులాపూర్ రోడ్‌లోని మారుతి ఇన్‌లో ఓటు చోరీ పై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ చూపుతున్నారు. నిర్మల్ జిల్లా పాత్రికేయులు, మేధావులు, ప్రజాస్వామ్య పరిరక్షకులు, విశ్రాంత ఉద్యోగులు, ప్రజా సంఘాల నాయకు లు, ముఖ్య కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు హాజరు కావాలని కోరారు.

## తిమ్మాపూర్ విద్యార్థులకు ఎన్నారై దంపతుల చేయూత

**లక్షెట్టిపేట, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

లక్షెట్టిపేట మండలంలోని తిమ్మాపూర్ యుపిఎస్ పాఠశాల విద్యార్థులకు ఎన్నారై అక్కిరెడ్డి మనిషా సంతోష్ దంపతులు సోమవారం 11,000 రూపాయల విలువైన స్కూల్ బ్యాగులను అందజేశారు. పాఠశాల హెచ్ఎం రామన్న చేతుల మీదుగా బ్యాగులను అందుకున్న విద్యార్థులు బాగా చదువుకోవాలని దంపతులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి



**ఆదిలాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 15 ఆగస్ట్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, జిల్లా ప్రజలకు ఎప్పటికీ గుర్తుండి పోయేలా స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని తమ జీవితాలను అంకితం చేసిన మహానుభావుల స్ఫూర్తితో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఇందుకు జిల్లా అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్నామని అందుకనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేడుకలకు వచ్చే అతిథికి పొలిసు గౌరవ వందనంతో పాటు పొలిసు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు. వేడుకల సందర్భంగా విద్యుత్ అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులు స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సలోని జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## జింకమాంసం పట్టుకున్న
# అటవీ అధికారులు

**ముథోల్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

ముధోల్ మండలంలోని విట్టోలి తాండ గ్రామ శివారులో జింక మాంసాన్ని ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విట్టోలి తండా శివారులో జింకమాంసం విక్రయిస్తున్న సమాచారం అందడంతో అధికారులు ఘటన స్థలానికి వెళ్లారు. ఇది గమనించిన నిందితులు పారిపోగా మాంసాన్ని స్వాధీనపరచుకున్నారు. నిందితులకు సంబంధించిన ఆరు బైక్లను భైంసా ఫారెస్ట్ ఆఫీసుకు తరలించినట్లు ఫారెస్ట్ పోలీసులు పేర్కొన్నారు.

# విద్యార్థిని ఆత్మహత్య

**జైపూర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**



అనారోగ్య సమస్యలతో, హాస్టల్లో ఉండలేక ఇంటికి వచ్చిన విద్యార్థిని ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసు కుని ఆత్మహత్య చేసు కున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని వేలాల గ్రామానికి చెందిన దామెర కుంట శ్రావణి - రవి దంపతులకు వైష్ణవి, లక్ష్మీ ప్రసన్న ఇద్దరు కూతుళ్లు. చిన్న కూతురు లక్ష్మీ ప్రసన్న (13) జైపూర్ కేజీబీవీలో 8వ తరగతి చదువుతోంది. ఆమె కొద్ది రోజులుగా పంటి నొప్పి, చెవినొప్పితో బాధపడుతోంది. ఆమెకు చికిత్స చేయించేందుకు నెలక్రితం తల్లిదండ్రులు ఇంటికి తీసుకొచ్చి ఆసుపత్రిలో చూపించారు. అనారోగ్య సమస్యలకు తోడు చదువుపై ఆసక్తి లేకపోవడంతో ఇంట్లో ఎవరూ లేని సమ యంలో ఆదివారం రాత్రి ఇనుపరాడ్కు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. బాలిక తండ్రి రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ వెల్లడించారు.

## ప్రేమ పేరుతో మోసం..
# వ్యక్తికి రెండేళ్లు జైలు
### తీర్పునిచ్చిన అదిలాబాద్ ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి కుమార్ వివేక్

**ఆదిలాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

ప్రేమ పేరుతో మోసం చేసిన వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్ష విధిస్తూ అదిలాబాద్ ఎస్సీ, ఎస్టీ కోర్టు న్యాయమూర్తి కుమార్ వివేక్ తీర్పును వెలువరించారు. లైసెన్ అధికారి రాఘవేందర్ తెలిపిన వివరాల మేరకు.. మందమర్రి మండలంలోని ఒక గ్రామానికి చెందిన యువతిని సింగరేణిలో పని చేస్తున్న ఎదుమరి సుధాకర్ 2016 నుంచి ప్రేమ పేరుతో పరిచయం పెంచుకొని పెళ్లి చేసుకుంటానని నమ్మించి శారీరకంగా దగ్గరయ్యాడు. అనంతరం మరో అమ్మాయితో పెళ్లి కుదిరిందని తెలిసి వెళ్లి నిలదీయగా పెళ్లికి నిరాకరించాడు. దీంతో 2020 డిసెంబర్ 20న బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఛార్జిషీట్ దాఖలు చేసిన అనంతరం ప్రత్యేక పీపీ ముస్కు రమణారెడ్డి 14 మంది సాక్షులను విచారించి తగిన ఆధారాలతో నేరాన్ని రుజువు చేశారు. దీంతో ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కుమార్ వివేక్.. సుధాకర్ను దోషిగా తేలుస్తూ రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.12 వేల జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించారు.

# ట్రిపుల్ఐటీలో ఉత్తమ విద్య : ట్రిపుల్ ఐటీ వీసీ గోవర్ధన్

**ముథోల్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

ఆర్జీయూకేటీ అందించే ఉత్తమ విద్య, ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక వనరులను విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ అన్నారు. బాసర క్యాంప స్లో నూతన విద్యార్థుల తల్లిదండ్రులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అకడ మిక్ జ్ఞానంతో పాటు సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధించేందుకు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు ప్రతీరోజు కనీసం 5 నిమిషాలు పిల్లలతో మాట్లాడి, వారి విద్యాప్రగతి, మానసిక స్థితి, లక్ష్యాలపై చర్చించాలని సూచించారు. అసోసియేట్ డీన్స్ డా. విటల్, డా. నాగరాజు, డాక్టర్ మహేశ్, శ్రీనివాస్, తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు. మెటా గేట్ అకాడమీతో ఒప్పందం ఆర్జీయూకేటీలోని మెటలర్జీ -మెటీరియల్స్ ఇంజనీ రింగ్ విభాగం, హైదరాబాద్ కేంద్రంగా నడుస్తున్న మెటా గేట్ అకాడమీల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంపై ఆర్జీయూకేటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ సమక్షంలో ఓఎస్టీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ మురళీధర్షన్, మెటా గేట్ అకాడమీ డైరెక్టర్ శ్రీ ఎన్. గురుప్రసాద్ సంతకాలు చేశారు. ఉత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థు లకు గేట్ ఉచిత శిక్షణ అందించేందుకు ఈ ఒప్పం దం కుదిరింది. మెటలర్జీ విభాగాధిపతి శ్రీ కిరణ్ కుమార్, అసోసియేట్ డీన్లు డాక్టర్ మహేశ్, డాక్టర్ విట్టల్, అధ్యాపకులు డాక్టర్ ఆర్.అజయ్, వి.అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఈతకు వెళ్లి విద్యార్థి మృతి



**ఉట్నూర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

ఉట్నూరు మండల కేంద్రంలోని గోపాయి చెరువులో ఈతకు వెళ్లి పదవ తరగతి విద్యార్థి చందు (14) మృతి చెందినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఉట్నూర్ పట్టణంలోని ఎన్టీఆర్ నగర్కు చెందిన సురేష్ కుమారుడు చందు(14) తోటి స్నేహితులతో కలిసి ఆదివారం సాయంత్రం చెరువులో ఈత కొడుతూ చెరువులో మునిగిపోగా స్నేహితులు ఎవరికి చెప్పకుండా ఇండ్లకు వెళ్లిపోయారు. తండ్రి సురేష్ ఇంటికి కొడుకు రాకపోవడంతో రాత్రి గాలించడంతో పాటు తెలిసిన బంధువులకు ఫోన్లు చేసి విచారించారు. తమ వద్దకు రాలేదని తెలపడంతో ఉదయం వస్తాడని ఎదురు చూస్తూ ఉండగా సోమవారం మధ్యాహ్నం గోపాయి చెరువులో విద్యార్థి శవం తేలడంతో కుటుంబ సభ్యులు నిర్ఘాంతపోయారు. సురేష్కు ముగ్గురు కొడుకులు కాగా మృతి చెందిన చందు రెండవ కుమారుడు. ఉట్నూర్ ఎస్సై ప్రవీణ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని శవ పంచనామా నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం కోసం శవాన్ని ఉట్నూర్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




## మహిళను అడ్డంపెట్టుకొని వేధింపులు
# నిందితుడికి రిమాండ్

**ఆదిలాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

మహిళకు తన ద్విచక్రవాహనంపై లిఫ్ట్ ఇచ్చిన వ్యక్తిని బెదిరించి రూ.30 వేలు వసూలు చేశాడు ఓ నిందితుడు. నిందితుడు వాగాపూర్కు చెందిన చాకటి కిరణ్ సోమవారం అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. పొరుగు సేవల ఉద్యోగిగా పని చేస్తున్న రవికుమార్ గత నెల 21న ఒక మహిళకు తన ద్విచక్ర వాహనంపై లిఫ్ట్ ఇచ్చాడు. కైలాసగిరిలోని జడ్జి నివాస గృహం వద్దవదిలాడు. ఆ మహిళ రవీందర్ చరవాణి నంబరు తీసుకుంది. మరుసటి రోజు నుంచి తన మరదలిని వేధిస్తున్నావంటూ మహిళ బావ చాకటి కిరణ్ ఆమెను అడ్డంపెట్టుకొని అతనికి ఫోన్ చేసి బెదిరించాడు. తనకు రూ.50 వేలు ఇవ్వకుంటే అధికారులకు ఫిర్యాదు చేయటంతో పాటు ధర్నా చేస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో భయపడిన రవీందర్.. తన వాహనం తాకట్టుపెట్టి రూ.30 వేలు అందించాడు. విషయం తెలుసుకున్న రవికుమార్ తండ్రి లక్ష్మణ్ ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడు కిరణ్ను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.



# యూట్యూబర్ పేరిట మోసం



**కౌటాల, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

యూట్యూబ్ స్టార్ హర్షసాయి అనుచరు డని ఆన్లైన్లో మోసాలకు పాల్పడిన మొహమ్మద్ తౌఫికాఖాన్ను అరెస్ట్ చేసి రిమాండ్కు పంపినట్లు కౌటాల సీఐ సంతోష్ కుమార్ తెలిపారు. సోమవారం సర్కిల్ కార్యాలయంలో కేసు వివరాలు వెల్లడించారు. హర్యానాలోని మేవార్ జిల్లా లోహికాకాల గ్రామానికి చెందిన మొహమ్మద్ తౌపిక్ఖాన్ అదే రాష్ట్రానికి చెందిన సహచరులు ముబారక్ ఖాన్, వసీమ్ ఖాన్, అహ్మద్ఖాన్, ఇమ్రాన్లతో కలిసి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. యూట్యూబర్ హర్షసాయి పేరుతో నకిలీ నంబర్లు, వాట్సాప్ వాడుతూ ప్రజలకు ఆర్థికసాయం, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఫోన్ పే, ఇతర ఆన్లైన్ మధ్యమాల ద్వారా డబ్బులు వసూలు చేసి మోసం చేస్తున్నారు. గత మేలో జిల్లాలోని బెజ్జూర్ మండలం సలుగుపల్లి గ్రామానికి చెందిన ఆత్రం సాయిని నమ్మించి రూ.28వేలు వసూలు చేశారు. అనంతరం అతని ఫోన్ నంబర్ కలవకపోవడంతో మోసపోయానని గుర్తించి సాయి బెజ్జూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. కేసుపై లోతుగా దర్యాప్తు చేసిన పోలీసులు నిందితుడిని హర్యానాలో పట్టుకున్నారు. మిగితా నిందితుల కోసం గాలిస్తున్నారు. నిందుతుడి వద్ద నుంచి సెల్ఫోన్, సిమ్ములు, ఆన్లైన్ లావాదేవిల రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో శ్రమించిన ఎస్సైలు సర్తజాషా, తేజస్విని, కానిస్టేబుల్ వినోద్, సందీప్ను సీఐ అభినందించారు.

# పోలీస్ సేవలు ప్రజలకు మరింత చేరువ
### ప్రజావాణీ కార్యాలయంలో నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల



**నిర్మల్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల హాజరై వారి సమస్యలను ఓపికగా విని పరిష్కారానికి హామీ ఇచ్చారు డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతా ల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకా రం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్డేలో వచ్చిన ఫిర్యాదులు ఆన్లైన్లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో అని ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను మా దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.



- కవ్వాల్ అభయారణ్యంలోకి వాహనాల అనుమతి
- చెక్‌పోస్ట్‌ల వద్ద భారీ వాహనాలకు రూ.150, కార్లకు రూ.50 ఎన్విరాన్మెంటల్ ఫీజుగా వసూలు
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- పట్టుపట్టి సాధించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్
- ఎమ్మెల్యేకు అభినందనల వెల్లువ
- టైగర్‌జోన్‌లోకి భారీ వాహనాల అనుమతులు
- డీఎఫ్‌వో శివ్ ఆశీష్ సింగ్

# కవ్వాల్ అభయారణ్యంలోకి భారీ వాహనాలకు అనుమతి



(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

కవ్వాల్ అభయారణ్యంలోకి భారీ వాహనాలకు అనుమతినిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్థానిక ప్రజల అవసరాల కోసం కవ్వాల్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులోని రహదారి గుండా భారీ వాహనాలకు అనుమతి ఇవ్వాలని పట్టుపట్టి సాధించారు.టైగర్ రిజర్వ్ ప్రధాన రహదారి పై అటవీ శాఖా విధించిన ఆంక్షల పై ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ తీవ్రంగా వ్యతిరేకంచారు. కవ్వాల్ టైగర్ రిజర్వు పరిధిలో భారీ వాహనాల రాకపోకలపై గత రెండు దశాబ్దాలుగా అటవీ శాఖ నిషేధం విధించింది.నిషేధం ఎత్తి వేయాలని ఎమ్మెల్యే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి కూడ తీసుకెళ్లారు. అసెంబ్లీ లో కూడ ప్రస్థావించారు.

వన్యప్రాణుల రక్షణకు, పర్యావరణ రక్షణ కోసం 2007లో జారీ చేసిన జీవో నం. 34357 ను అమలు చేస్తూ.. 27 జూలై 2013 నుండి అభయారణ్యంలోకి భారీ వాహనాలను పూర్తిగా నిషేధించారు. ఇటీవలి నిరసనలు, ఎమ్మెల్యే ప్రత్యేక విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకొని, ఆగస్టు 4న జరిగిన రాష్ట్ర వన్యప్రాణి మండలి సమావేశంలో భారీ వాహనాల రాకపోకల ప్రభావాన్ని అధ్యయనం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అలాగే శబ్ద కాలుష్యం, వాయు కాలుష్యం, వన్యప్రాణుల మరణాలు వంటి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని కేవలం ఉదయం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు వరకు మాత్రమే భారీ వాహనాలకు అనుమతి ఇవ్వడానికి అగీకరించింది. ఉదయం 6గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు 10 టన్నుల సరుకులు తీసుకెళ్లే భారీ వాహనాలకు తపాలాపూర్, ఇందనపల్లి, కొత్త గూడ ఫారెస్ట్ చెక్ పోస్టుల వద్ద అనుమతిస్తూ భారీ వాహనాలకు రూ.150, కార్లు, జీపులకు రూ.50 పర్యావరణ ఫీజు వసూలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో ఇకపై మంచిర్యాల నుండి నిర్మల్, ఉట్నూర్ నుండి మంచిర్యాల వరకు రోడ్లపై



పరిమిత గంటల్లో భారీ వాహనాలు తిరగనున్నాయి. కవ్వాల్ అభయారణ్యంలోకి భారీ వాహనాలకు అనుమతి సాధించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ కు ఈ ప్రాంత ప్రజలు అభినందనలు తెలిపారు.

## కవ్వాల్ టైగర్‌జోన్‌లోకి
# భారీ వాహనాలకు అనుమతి
### డీఎఫ్‌వో శివ్ ఆశీష్ సింగ్

కవ్వాల్‌టైగర్ జోన్‌లోని జన్నారం అటవీ డివిజన్ గుండా భారీ వాహ నాలను అనుమతిస్తూ రాష్ట్ర అటవీశాఖ పీసీసీఎఫ్ వైల్డ్ లైఫ్ కన్జర్వేషన్ అథారిటి ఐఎఫ్ ఎస్ ఇలూసింగ్ నీరు ఉ త్తర్వులు జారీ చేసినట్లు డీఎఫ్ఎఫ్ ఆశీశ్‌సింగ్ తెలి పారు. సోమవారం అటవీ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మా ట్లాడుతూ కవ్వాల్ టైగర్‌జోన్‌లో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు భారీ వాహనాలకు అను మతిచ్చినట్లు తెలిపారు. స్థానికుల డిమాండ్ మేరకు ఈ నెల 4న వైల్డ్‌లైఫ్ మండలి హైదరాబాద్‌లో సమా వేశం నిర్వహించిందని అప్పుడే మండలిలో తీర్మానించినట్లు తె లిపారు. భారీ వాహనాలకు ఎన్విరాన్‌మెంట్ ఫీజు అట వీశాఖ చెక్‌పోస్టులైన తపాల్‌పూర్, ఇం ధన్‌పల్లి, పాండ వాపూర్, కొత్తగూడెం చెక్‌పోస్టులలో 150 చొప్పున తీసు కుం టారని కారులకు, జీబులకు 50 రూపాయలని తెలిపారు. అటవీని సంరక్షిం చుకునే బాధ్యత అందరిపైన ఉందన్నారు. 27 రోజులుగా మండల కేంద్రంలో భారీ వాహనాలకు అనుమతించాలని డిమాండ్ చేస్తూ సామాజిక కార్యకర్త భూ మాచారి, బద్రీనాయక్‌లు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే దీక్షలు చేపట్టారు. సోమవారం నా టికి 27 రోజులు కావడంతో అటవీశాఖ అనుమతులను ఇవ్వడంతో మండల వాసులు హర్షం వ్యక్తం చేశారు. గత జీవోను రద్దు చేసి నూతన జీవోను వెలువరుచడం పట్ల స్థానికులంతా హర్షం వ్యక్తం చేశారు.





# 27 రోజులుగా నిరాహార దీక్షలు

కవ్వాల్ అభయారణ్యంలో భారీ వాహనాలను అనుమతించాలనే డిమాండ్‌తో జన్నారంలో27రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న సామాజికవేత్త భూమాచారి, బీజేపీ ఎస్టీ మోర్చా మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బద్రీ నాయక్, ఈ ఉత్తర్వుల ను ప్రజలు సాధించిన విజయంగా సోమవారం అభివర్ణించారు. వాహనాలకు వసూలు చేసే రుసుమును అటవీ అభివృద్ధికి వినియోగించాలని కోరారు.

# డీజే పెట్టినందుకు కేసు నమోదు

**ఆదిలాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

అనుమతి లేకుండా డీజే పెట్టి ప్రజాశాంతికి భంగం రాకపోకలకు ఆటంకం కల్పించినందుకు ఓ పెళ్లి కొడుకుపై కేసు నమోదు చేసినట్లు టూ టౌన్ ఎస్ఐ విష్ణు ప్రకాష్ తెలిపారు. ఆదివారం భాగ్యనగర్ కాలనీకి చెందిన లాడే సందీప్ (పెళ్ళికొడుకు) అలాగే స్కై ఈవెంట్స్ డీజే సౌండ్ సిస్టం నిర్వాహకుడు.. పెళ్లి అనంతరంరోడ్డు బ్లాక్ చేసి, ప్రజాశాంతికి భంగం చేయడంతో పాటు, రాకపోకలకు ఆటంకం కల్పించారు. ఆదివారం రాత్రి 1130 గంటలకు డయల్ 100 కాల్ రావడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఎంప్లిఫైర్ రెండు బాక్సులు స్వాధీనం చేసుకొని పెళ్ళికొడుకుపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# నిషేధిత గుట్కా స్వాధీనం

**తాండూర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

నిషేధిత గుట్కా పొగాకు ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. సోమవారం రేపల్లెవాడ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా, సుమారు రూ 40 వేల విలువైన పొగాకు ప్యాకెట్లతో కూడిన మారుతి వ్యాన్‌ను గుర్తించారు. ఈ కేసులో అదిలాబాద్ కు చెందిన అదిల్, ఫయాజ్, రాజు అనే ముగ్గురిని అరెస్ట్ చేసి, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్‌కు అప్పగించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



# తాగునీటి కోసం అల్లాడుతున్న తాడిగూడ ప్రజలు

**జైనూర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

కొమరం భీం ఆసిఫాబాద్ జైనూర్ మండల చింతకర్ర గ్రామ పంచాయతీ పరిధిలోని తాడిగూడ గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా కాకపోవడంతో అటు గ్రామపంచాయతీలో నీటి సౌకర్యం లేకపోవడంతో ఆదివాసి గిరిజనులు తాగునీరు లేక ఉన్న ఒక్క బోర్ వెల్ మోటర్ సరిగా పనిచేయకపోవడంతో ఆదివాసులకు నీటి కొరకు కష్టాలు తప్పడం లేదు చింతకర్ర గ్రామ పంచాయతీ పరిధిలోని తాడిగూడ గ్రామంలో తాగడానికి మంచినీళ్లు దొరక్క ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి తాగునీటి కష్టాలు తీరలేదని బురద నీళ్లు తాగలేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు చెబుతు న్నారు. విషయం మిషన్ భగీరథ నీరు ఫస్ట్ నుంచి రాయడం లేదన్నారు. ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచినీళ్ల సోలార్ వాటర్ ట్యాంక్ ఫస్ట్ నుంచి రావడం లేదు. చేతి బోరింగ్ ఉన్నా సరిపడ నీళ్లు రావని గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.



# న్యాయవాదుల విధుల బహిష్కరణ

**ఆసిఫాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

న్యాయవాధి నరహరిపై సివిల్ కేసు విషయంలో కొంతమంది దుండగులు దాడిని నిరసిస్తూ సోమవారం ఆసిఫాబాద్, సిర్పూర్ కోర్టు న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయ వాదులు మాట్లాడుతూ ఇటీవల అర్బన్ మండలంలో నరహరిపై జరిగిన దాడి విషయంలో ఎస్సై వ్యవహ రించిన తీరు సరికాదని అన్నారు. ఏకపక్షంగా వ్యవహరించిన ఎస్సై పై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి

## ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడు రాంచందర్



**కాగజ్‌నగర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

షెడ్యూల్ కులాల జాతీయ కమిషన్ ద్వారా దళితులకు సత్వర న్యాయం అందించేందుకు కృషి చేస్తామని ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచందర్ అన్నారు. సోమవారం కుమురం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో జరిగిన ప్రైవేట్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం, జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ అధికారి సజీవన్, తహసీల్దార్ మధూకర్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడు మాట్లాడుతూ దళితుల భూములను ఎవరు అక్రమించకూడదని, ఆక్రమణ జరిగితే సంబంధిత దళిత బాధితులు కమిషన్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. షెడ్యూల్ కులాల జాతీయ కమిషన్ ద్వారా దళితులకు సత్వర న్యాయం జరుగుతుందని, అణగారిన సంక్షేమం కోసం కమిషన్ కృషి చేస్తోందన్నారు. అణగారినవర్గాలకు ఎలాంటి అన్యాయం జరిగిన కమిషన్ సత్వరమే స్పందించి దళితుల పక్షాన అండగా నిలుస్తోందన్నారు. జిల్లానుంచి భూమికి సంబంధించిన ఫిర్యాదులే అధికంగా వస్తున్నాయని, ఈ ప్రాంతంలో ఎక్కువగా లావుణి పట్టాలున్నందున ఇతరులు అక్రమిస్తున్నారని తెలిపారు. ఈ కారణంగా సంబంధిత బాధితులు కమిషన్‌ను ఆశ్రయిస్తున్నట్లు వివరించారు. దళితుల సంక్షేమం కోసం నిరంతరంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**వినతి పత్రాల అందజేత...**

కాగజ్‌నగర్‌కు ఎస్సీ జాతీయ కమిషన్ సభ్యుడు రాంచందర్ దళిత సంఘం వ్యవస్థాపకుడు ఈర్ల సునీల్, బెల్లంపల్లి ఏరియా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ గోపాలకృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ధర్మయ్య మాదిగ కులస్థుల సమస్యలను పరిష్కారించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత సంఘం వ్యవస్థాపకుడు ఈర్ల సునీల్ మాట్లాడుతూ కాగజ్‌నగర్ ఎస్పీఎం మిల్లులో స్థానికులకు ఉద్యోగ అవకాశాలివ్వటం లేదని, సర్‌సిల్క్ మిల్లు మూతబడిందని, యువతకు ఉపాధి మార్గాలు లేకుండా స్థానిక యువకులు అనేక అవస్థలు పడుతున్నట్లు వివరించారు. బెల్లంపల్లి ఏరియా ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ బి గోపాలకృష్ణ మాట్లాడుతూ తిర్యాణి మండలం దేవాయిగూడలో 130 మంది మాదిగ కుటుంబ సభ్యులకు చెందిన భూములను సింగరేణి సంస్థ తీసుకుందని, ఇంతవరకు మాదిగలకు న్యాయం చేయటం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ మధూకర్, ఎంపీడీవో కోట ప్రసాద్, డీఎస్పీ రామానుజం, రాష్ట్ర కార్యదర్శి శనిగారం మాదిగ, మాజీ జడ్పీటీసీ సభ్యుడు వేముర్ల సంతోష్ మాదిగ, శేఖర్, ఆశోక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల వేగం పెంచాలి

## ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు నిర్మాణ పనులు వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసుకో వాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పేర్కొన్నారు. సోమవా రం ఉట్నూర్ మండల తహసిల్దార్ కార్యాలయ ఆవర ణలో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇల్లును ఆయ న ప్రారంభించారు. నమూనా ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు సకా లంలో మంజూరు చేస్తామన్నారు. ఇదివరకే మం జూరైన ఇళ్ల నిర్మాణ పనులు నాణ్యతగా నిర్మించుకో వాలని సూచించారు. నిర్మాణ పనులు పూర్తయిన వారిని పరిశీలించి లబ్దిదారులకు బిల్లులు అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు



# పాత పద్ధతిలోనే పది పరీక్షలు

**ఆదిలాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

పదవ తరగతి పరీక్షలపై తెలంగాణ ప్రభుత్వం యూ టర్న్ తీసుకుంది. పదవ తరగతి పరీక్షల్లో ఇంటర్నల్ మార్కుల విధానాన్ని ఎత్తేయాలని గతంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోగా.. ఈ నిర్ణయంపై వెనుకడుగు వేసింది. గతంలో మాదిరిగానే ఈ ఏడాది కూడా ఇంటర్నల్ విధానాన్ని కొనసాగిస్తామని ప్రకటించింది. వార్షిక పరీక్షల్లో 80 మార్కులు, 20 ఇంటర్నల్ మార్కుల విధానాన్నే ఈ విద్యా సంవత్సరం కూడా కంటిన్యూ చేస్తామని పాఠశాల విద్యాశాఖ బోర్డు పేర్కొంది. కాగా ఈ విధానంపై విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రయివేట్ పాఠశాలల ఒత్తిడితోనే ఈ నిర్ణయం తీసుకున్నారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి.





# కృష్ణ దొరికిండు..!

- పకడ్బందీగా వలపన్ని అదుపులోకి తీసుకునన పోలీసులు
- ఢిల్లీలో జలసాలు చేస్తూ పట్టుబడ్డ మోసగాడు
- ప్రత్యేక వాహనంలో కృష్ణను ఉట్నూర్‌కు తరలించిన పోలీసులు
- కేసు దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

డిజిటల్ మైక్రో ఫైనాన్స్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించి నిరుద్యోగుల నుంచి కోటి రూపాయలకు పైగా వసూలు చేసి ఫరారైన ఎస్.కె గ్రూప్ చైర్మన్ జె. కృష్ణను ఎట్టకేలకు పోలీసులు పట్టుకొన్నారు. అధిక వడ్డీలతో రుణాలు తీసుకొని నష్టపోతున్న పేదలకు తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తామని ఉట్నూర్, ఆదిలాబాద్, జైనూర్ లలో డిజిటల్ మైక్రో ఫైనాన్స్ కార్యాలయాలను ఏర్పాటు చేసిన కృష్ణ ఆ కార్యాలయాల్లో వివిధ హోదాల్లో పని చేయడానికి ఉద్యోగాలు కల్పిస్తామని ప్రకటించాడు. ఉద్యోగం కోసం వచ్చే అభ్యర్థుల నుంచి ఉద్యోగాల కోసం ఒకొక్కరి నుంచి ఉద్యోగ హోదాను బట్టి రూ. 20 వేల నుంచి రూ. 80 వేల వరకు వసూలు చేసాడు. ఇలా నిరుద్యోగుల నుంచి రూ. కోటికి పైగా వసూలు చేసాడు. ఉద్యోగాలు కల్పించకుండా ఫరరార య్యాడు. తాము మోసపోయామని బాధితులు ఉట్నూర్, ఆదిలాబాద్ పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు గత నెల 15 న నిందితుడు కృష్ణ పై చీటింగ్ కేసు నమోదైంది.

**కృష్ణ ఆచూకి కోసం ప్రత్యేక పోలీసు బృందాలు..**

ఉద్యోగాల పేరిట కుచ్చు టోపీ వేసి ఫరారైనా కృష్ణ పట్టుకొనేందుకు జిల్లా ఎస్.పి అఖిల్ మహాజన్ ప్రత్యేక దృష్టి సారించారు. ప్రత్యేక పోలీసు బృందాలను నియమించి ఆచూకీ కోసం అన్వేశించారు. పోలీసులకు అందిన ప్రత్యేక సమాచారం తో దాడులు నిర్వహించి ఆదివారం రాత్రి ఢిల్లీ లో కృష్ణ ను పోలీసులు అదుపులోకి తీసుకొని ప్రత్యేక వాహనంలో ఉట్నూర్ కు తరలించారు. కృష్ణ స్వాహా చేసిన డబ్బుల వివరాలపై ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్, ఇతర అధికారులు విచారణ ప్రారంభించారు.



# తపాలా శాఖ సేవలు మెరుగుపడతాయి

**ఆదిలాబాద్, ఆగస్టు 11 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో తపాలా శాఖ సేవలను మెరుగుపరచడానికి కృషి చేస్తానని కేంద్ర తపాలా శాఖ సహాయ మంత్రి చంద్ర శేఖర్ హామీ ఇచ్చారు. సోమవారం ఢిల్లీలో ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ మంత్రిని కలిసి తపాలా కార్యాలయాల్లో వసతులు కల్పించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎంపీ తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు తాటిపల్లి రాజు, మాజీ రైల్వే బోర్డు డైరెక్టర్ రమణ, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY